నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com

పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న మంత్రి కేటీఆర్

హైదరాబాద్, జనవరి 25: నగరంలోని కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో మంత్రి కేటీఆర్ పాల్గొన్నారు. నిజాంపేట్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో రూ. 138 కోట్ల వ్యయంతో చేపట్టిన బాచూపల్లి రోడ్డు విస్తరణలో భాగంగా బాచూపల్లి నుంచి ఓఆర్ఆర్ స్టై ఓవర్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. నగరశివారులో మౌళిక వసతులు కల్పిస్తామన్నారు కేటీఆర్. బౌరంపేటలో ఆక్సిజన్ పార్క్ ప్రారంభించారు. 2051అవసరాలను దృష్టిలో పెట్టుకుని శివారు మున్సిపాల్టీల్లో అభివృద్ధి పనులకి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో మంత్రి మల్లారెడ్డి, నిజాంపేట మేయర్ కొలన్ నీలా గోపాల్ రెడ్డి, ఎమ్మెల్యే వివేక్, ఎమ్మెల్సీలు శంభి పూర్ రాజు, సురభి వాణి దేవి, స్థానిక టీఆర్ఎస్ నేతలు పాల్గొన్నారు.

హైదరాబాద్ బుధవారం 26-1-2022 RNI No.52865/93·Postal No\.H/SD/258/2020-2022 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 సంపుటి :28 సంచిక: 144 పేజీలు: 4 వెల: రూ.1/-

గవర్నర్ తమిళిసైతో చినజీయర్ స్వామి భేటీ

హైదరాబాద్, జనవరి 25:ఫిబ్రవరి 2 నుంచి 14 వరకు 1,035 కుండ శ్రీ లక్ష్మీ నారాయణ మహాక్రతువు, 108 దివ్యదేశ ప్రతిష్ట కుంభాభిషేకం నిర్వహించనున్నారు. స్వర్ణమయ శ్రీ రామానుజ విగ్రహ ప్రతిష్ట చేయనున్నారు. ఫిబ్రవరి 5న ప్రధాని నరేంద్ర మోదీ చేతుల మీదుగా రామానుజాచార్యుల విగ్రహావిష్కరణ జరగనుంది. ఫిబ్రవరి 14న పూర్ణాహుతిలో రాష్ట్రపతి రామ్‌నాథ్ పాల్గొనబోతున్నారు.

ఈసందర్భంగా తెలంగాణ రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందర రాజన్ ను ఈరోజు చినజీయర్ స్వామి కలిశారు. భగవత్ రామానుజాచార్యుల సహస్రాబ్ది ఉత్సవాలకు శంషాబాద్ ముచ్చింతల్‌లోని ఆధ్యాత్మిక కేంద్రం సిద్ధమవుతోంది. తెలంగాణ గవర్నర్ తమిళి సై సౌందర్య రాజన్‌ను భగవత్ రామానుజాచార్యుల సహస్రాబ్ది ఉత్సవాలకు ఆహ్వానించారు. హైదరాబాద్ రాజ్ భవన్ లో గవర్నర్ నివాసానికి వెళ్లిన చిన్నజీయర్ స్వామి? ఆహ్వాన పత్రికను అందించారు. హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయను కూడా ఉత్సవాలకు చిన్నజీయర్ స్వామి ఆహ్వానించారు.

ఉపసర్పంచ్‌ల స్థానంలో వార్డు సభ్యులకి అధికారం

- పంచాయితీ రాజ్ శాఖ మార్గదర్శకాలు

హైదరాబాద్, జనవరి 25:గ్రామపంచాయితీ బిల్లుల చెక్కులపై ఉప సర్పంచ్ లు సంతకాలు చేయకుండా పదే పదే ఇబ్బంది పెడితే వారి స్థానంలో వార్డు సభ్యుల్లో ఒకరికి ఆ అధికారం అప్పగించాలని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ మేరకు పంచాయితీరాజ్ శాఖ , కలెక్టర్లకి ఆదేశాలు జారీ చేసింది. కొన్ని చోట్ల ఉప సర్పంచ్ లు సంతకం పెట్టకుండా సర్పంచ్ లను ఇబ్బందిపెడుతున్నారని ఫిర్యాదులు వచ్చాయి. ఫలితంగా సిబ్బందికి వేతనాలు, ఇతర చెల్లింపులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయనే వాదనలు వినిపించాయి.

ఇటీవల ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా సమీక్షలో, ప్రజా ప్రతినిధులు, పంచాయితీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకరరావు దృష్టికి ఈ విషయాన్ని తీసుకువచ్చారు. అన్నింటినీ దృష్టిలో పెట్టుకుని పంచాయితీ రాజ్ శాఖ మార్గదర్శకాలు జారీ చేసింది. చెక్కులపై సంతకాలు చేయకుండా, ఉప సర్పంచ్ పదే పదే ఇబ్బంది కలిగిస్తే గ్రామసభని నిర్వహించి తీర్మానం చేయాలని, ఉప సర్పంచ్ స్థానంలో వార్డ్ సభ్యుల్లో ఒకరికి సంతకం చేసే అధికారం ఇవ్వాలని తెలిపింది. ఆ తీర్మానానికి కలెక్టర్ అనుమతి తప్పని సరి అని స్పష్టం చేసింది. ఈ మేరకు సర్పంచ్ లు, పంచాయితీ కార్యదర్శులకు మార్గదర్శకాలను జారీ చేయాలని పేర్కొంది.

గవర్నర్ తమిళిసైను కలసిన బీజేపీ బృందం

హైదరాబాద్, జనవరి 25: రాజ్‌భవన్‌లో గవర్నర్ తమిళిసైను బీజేపీ నేత రామచంద్రరావు బృందం కలిసింది. అనంతరం రామచంద్రరావు మీడియాతో మాట్లాడుతూ 317 జీవో ఉపసంహరణ చేయాలని గవర్నర్‌కు విజ్ఞప్తి చేశామన్నారు. 371డీ ప్రకారం నియామకాలు చేయాలనే ఆదేశాలున్నాయని, రాష్ట్రపతి ఉత్తర్వులకు విరుద్ధంగా టీఆర్ఎస్ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరును గవర్నర్ దృష్టికి తీసుకెళ్ళామన్నారు. కొంతమంది ఉద్యోగులు-యూనియన్లకు అనుకూలంగా జీవో ఉందని, హైకోర్టు-సుప్రీంకోర్టు ఆర్డర్లను గవర్నర్‌కు చూపించినట్లు చెప్పారు. 317 జీవో ఉపసంహరణ చేసే వరకు తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. తమ విజ్ఞప్తిపై గవర్నర్ సానుకూలంగా స్పందించారని రామచంద్రరావు తెలిపారు.

ఉపాధి హామీ అమలులో తెలంగాణ టాప్

హైదరాబాద్, జనవరి 25:మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలులో దేశంలోనే తెలంగాణ ముందు స్థానంలో నిలిచిందని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. హైదరాబాదులో తెలంగాణ రాష్ట్ర ఉపాధి హామీ పథకం అడిషనల్ ప్రాజెక్టు అధికారుల అసోసియేషన్ 2022 సంవత్సరం క్యాలెండర్, డైరీలను మంత్రి మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రానికి 2021-22 ఆర్థిక సంవత్సరంలో 13 కోట్ల 75 లక్షల పని దినాలు కేటాయిస్తే ఇప్పటివరకు 13 కోట్ల 38 లక్షల పని దినాలు (97.31 శాతం) కల్పించామని చెప్పారు. మరో 2 కోట్ల పని దినాలను అనుమతి లభించిందని ఆయన తెలిపారు. అలాగే, ఉపాధి హామీ పథకం క్రింద కూలీలకు రూ. 2,374 కోట్ల రూపాయలు కూలీగా చెల్లించినట్లు వివరించారు. గ్రామాల్లో జీవనోపాధి, మౌలిక వసతుల కల్పనకు రూ. 1049 కోట్ల రూపాయలు మెటీరియల్ రూపంలో చెల్లించినట్లు చెప్పారు. సీఎం కేసీఆర్ దిశానిర్దేశం, పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి అధికారులు, ఉద్యోగులు, ఉపాధి హామీ పథకం అధికారులు ఉద్యోగుల కృషి వల్ల ఉపాధి హామీ పథకం అమలులో ఎన్నో సత్ఫలితాలు సాధిస్తూన్నామని ఆయన అన్నారు.

రాష్ట్రంలో ఉపాధి హామీ పథకం ఏ పీ ఓ లు మరింత కృషి చేసి పథకం అమలులో తెలంగాణ రాష్ట్రాన్ని అగ్రగామి లో ఎల్లవేళలా ఉంచాలని ఆయన కోరారు. ఏపీఓ ల ఉద్యోగ సమస్యలను సానుకూలంగా పరిశీలించి పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారు.

సేవ్ ద గర్ల్ చైల్డ్ పై వెబినార్ నిర్వహించిన జాతీయ మహిళా కమిషన్

న్యూఢిల్లీ, జనవరి 25:జాతీయ మహిళా కమిషన్ (ఎన్ సి డబ్ల్యు) ,జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా బాలికలను రక్షించండి అనే అంశంపై ఒక వెబినార్ ను నిర్వహించింది. బాలికల విద్య,ఆరోగ్యం, పౌష్టికాహారం వంటి వాటిపై బాలికల హక్కులను ప్రోత్సహించేందుకు , ఇందుకు సంబంధించిన వివిధ అంశాలపై అవగాహన కల్పించేందుకు ఈ వెబినార్ ను నిర్వహించారు. బాలికల పట్ల సమాజ వైఖరి విషయంలో నూతన దృక్పథాన్ని ప్రోత్సహించడం, బాలికలు ఎదుర్కొంటున్న వివక్షను తగ్గించడం ఈ చర్చ ఉద్దేశం.

చైర్ పర్సన్ రేఖా శర్మ, హర్యానా మాజీ కేబినెట్ మంత్రి శ్రీ ఒ.పి. ధన్‌కర్, సేవ్ ద చిల్డ్రన్ ప్రచార హెడ్ ప్రగ్య వాట్స్ తదితరులు ఈ వెబినార్ కు పేనలిస్టులుగా వ్యవహరించారు.

బాలికా విద్య, ఆరోగ్యం, ఎంపికలో స్వేచ్ఛ, నిర్ణయాలు తీసుకునే హక్కు వంటి బాలికలకు సంబంధించిన పలు అంశాలను చైర్ పర్సన్ ఈ వెబినార్ లో ప్రస్తావించారు. బాలికలు జీవన అన్ని రంగాలలో సమాన స్థాయిని కలిగి ఉంటారని, ప్రభుత్వం బాలికా విద్యను ప్రోత్సహించేందుకు మహిళా కేంద్రిత విధానాలను అనుసరిస్తున్నదని అన్నారు.

బాలికలు అన్ని రంగాలలో తమ ప్రతిభను రుజువు చేసుకున్నారు, అలాగే జాతీయ మహిళా కమిషన్ తమ కార్యకలాపాల ద్వారా ప్రతి రంగంలో బాలికల రక్షణ, సాధికారతకు దోహదపడుతోంది. మన ప్రభుత్వం , బాలికలు తమ నాయకత్వ లక్షణాలను ప్రదర్శించేందుకు అవకాశం కల్పిస్తోంది. అయితే సమాజం తిరోగమన ధోరణిని ఇంకా వదిలించుకోవలసిన అవసరం ఉందని , అప్పుడే బాలికలు ముందుకు వచ్చి మార్పుకు ప్రతినిధులుగా ఉంటారు అని శ్రీమతి శర్మ అన్నారు.

సమాజంలో మార్పు తీసుకువచ్చేందుకు ప్రభుత్వం క్రియాశీలంగా ముందుకు వస్తున్నదని శ్రీ ధన్‌కర్ అన్నారు. ఈ మార్పు సమాజంలో స్పష్టంగా కనిపిస్తున్నది. అయితే మరింత విస్తృత మార్పు రావలసి ఉంది. మన ప్రధానమంత్రి , కేంద్ర ప్రభుత్వం, బాలికలకు ప్రోత్సాహం ఇవ్వడం, వారి రక్షణకు అంకితమై ఉంది. ఇది సమాజంలో ప్రతిఫలిస్తున్నది. అని ధన్‌కర్ అన్నారు.

పేదరికం, పితృస్వామ్యం, దృష్టి కోణం గురించి శ్రీమతి వాట్స్ నొక్కి చెప్పారు. ఇవి మహిళలు అవకాశాలను, సామర్థ్యాన్ని కోల్పోయేలా చేస్తాయన్నారు. పరస్పర సహకారం, సమన్వితత్వంతో ఉమ్మడి కృషి ద్వారా బాలికల సాధికారత, బాలికల అభివృద్ధి సాధించవచ్చని అన్నారు.

మహిళ, శిశు అభివృద్ధి మంత్రిత్వశాఖ కింద పనిచేస్తున్న జాతీయ మహిళా కమిషన్ తన కార్యక్రమాలు, చొరవ ద్వారా బాలికల పట్ల గల వివక్షను తొలగించేందుకు అకుంఠిత దీక్షతో పనిచేస్తున్నదని అన్నారు. ఈ దిశగా ఈ చర్చ ఈ అంశంపై మరింత అవగాహన పెంచేందుకు దోహదపడుతుందని అన్నారు.

జాతీయ బాలికా దినోత్సవాన్ని మొదట 2008 వ సంవత్సరంలో కేంద్ర మహిళా శిశు అభివృద్ధి మంత్రిత్వశాఖ ప్రారంభించింది. జాతీయ బాలికా దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం జనవరి 24న నిర్వహించడం జరుగుతుంది. భారతదేశంలోని బాలికలకు మద్దతు, వారికి మరిన్ని అవకాశాలు కల్పించేందుకు దీనిని నిర్వహిస్తారు. బాలికల హక్కులపై అవగాహన కల్పించడానికి, బాలికా విద్య, వారి ఆరోగ్యం, పౌష్టికాహారం ప్రాధాన్యతపై అవగాహన కల్పించడం దీని లక్ష్యం.

పాజిటివిటీ 10 శాతం దాటితేనే రాత్రి కర్ఫ్యూ.. హైకోర్టుకు ప్రభుత్వం వివరణ

హైదరాబాద్, జనవరి 25: తెలంగాణలో కరోనా కేసులు, వైరస్ కట్టడిపై హైకోర్టులో ఈ రోజు విచారణ జరిగింది. కరోనా పరిస్థితి, ప్రభుత్వం తీసుకుంటోన్న చర్యలపై హైకోర్టుకు రాష్ట్ర ప్రజారోగ్య శాఖ నివేదిక సమర్పించింది. అయితే, ప్రభుత్వం తప్పుడు గణాంకాలు ఇస్తోందని పిటిషనర్లు వాదించారు. కేవలం మూడు రోజుల్లోనే 1.70 లక్షల జ్వర బాధితులను గుర్తించారని పిటిషనర్ తరఫు న్యాయవాది అన్నారు. తెలంగాణలో కరోనా తీవ్రతకు ఇదే నిదర్శనమని తెలిపారు. ప్రభుత్వం అందిస్తోన్న కిట్‌లలో పిల్లలకు అవసరమైన మందులు లేవని అన్నారు.అయితే, మంత్రి పక్క ప్రజారోగ్య సంచాలకుడు శ్రీనివాస రావు హైకోర్టుకు పలు వివరాలు తెలిపారు. తెలంగాణలో రాత్రి కర్ఫ్యూ విధించేంత తీవ్రత లేదని చెప్పారు. పాజిటివిటీ 10 శాతం దాటితేనే రాత్రి కర్ఫ్యూ అవసరమని తెలిపారు. ప్రస్తుతం పాజిటివిటీ రేటు 3.16 శాతం ఉందని, తెలంగాణలోని ఒక్క జిల్లా లోనూ 10 శాతం మించలేదని వివరించారు. అలాగే, ఐసీయూ, ఆక్సిజన్ పడకల ఆక్యుపెన్సీ 6.1 శాతంగా ఉందని, కరోనా బాధితులకు చికిత్స అందించేందుకు అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. ముందు జాగ్రత్తగా జన సమూహాలు లేకుండా ప్రభుత్వం ఈనెల 31 వరకు ఆంక్షలు విధించినట్టు గుర్తు చేశారు. వారం రోజులుగా తెలంగాణలో రోజుకు లక్ష చొప్పున కరోనా పరీక్షలు నిర్వహిస్తున్నామని అన్నారు. ఇంటింటి జ్వరం సర్వే జరుగుతోందని తెలిపారు. మూడురోజుల్లో లక్షణాలున్న లక్షా 78 వేలమందికి కిట్లు పంపిణీ చేశామని తెలిపారు. తెలంగాణలో కరోనా వ్యాక్సినేషన్ ప్రక్రియ వేగవంతం చేశామని, 18 ఏళ్లలోపు పిల్లల్లో 59 శాతం మందికి టీకాలు ఇచ్చామని డీహెచ్ వివరించారు. అంతేగాక, తెలంగాణలో 2.16 లక్షల మందికి ప్రికాషనరీ డోసు ఇచ్చినట్టు చెప్పారు.అయితే, భౌతికదూరం అమలు కాకపోవడం దురదృష్టకరమని హైకోర్టు వ్యాఖ్యానించింది. కొవిడ్ నిబంధనలను కఠినంగా అమలు చేయాలని హైకోర్టు పేర్కొంది. ఈ ఆదేశాలను జీహెచ్ఎంసీ, పోలీసులు కఠినంగా అమలు చేయాలని చెప్పింది. విచారణను ఈ నెల 28కి వాయిదా వేస్తున్నట్లు హైకోర్టు తెలిపింది.

భారీ లాభాలతో ముగిసిన స్టాక్ మార్కెట్లు

న్యూఢిల్లీ, జనవరి 25:స్టాక్ మార్కెట్స్ భారీ లాభాలతో ముగిశాయి. నేడు ట్రేడింగ్ ప్రారంభమైనప్పటి నుంచి ఒడిదుడుకుల్లో కొనసాగాయి మార్కెట్లు. కాగా చివరి గంటలో లాభాల్లోకి దూసుకువెళ్లాయి. ఈరోజు ట్రేడింగ్ పూర్తయ్యే సమయానికి సెన్సెక్స్ 367 పాయింట్లు లాభపడి 57,858కి చేరుకుంది. నిఫ్టీ 129 పాయింట్లు పెరిగి 17,278కి ఎగబాకింది. మారుతి సుజుకి (6.88%), యాక్సిస్ బ్యాంక్ (6.76%), స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (4.20%), ఇండస్ ఇండ్ బ్యాంక్ (3.87%), భారతి ఎయిర్ టెల్ (3.23%) బీఎస్ఈ సెన్సెక్స్ టాప్ గెయినర్స్ గా నిలిచింది. విప్రో (-1.75%), బజాజ్ ఫిన్ సర్వ్ (-1.16%), టైటాన్ (-0.98%), ఇన్ఫోసిస్ (-0.85%), టెక్ మహీంద్రా (-0.80%) టాప్ లూజర్స్ నిలిచింది.

ప్రజా సంక్షేమమే పెద్ద పీట వేస్తున్న ముఖ్యమంత్రి

- జిల్లా ప్రజా పరిషత్ చైర్‌పర్సన్ న్యాల కొండ అరుణ న్యాయం రాఘవరెడ్డి

రాజన్న సిరిసిల్ల, జనవరి 25:(నేటినిజం ప్రతినిధి):ప్రజల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ పెద్దపీట వేస్తున్నారని జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ శ్రీమతి న్యాలకొండ అరుణ రాఘవ రెడ్డిఅన్నారు.మంగళవారం సిరిసిల్ల సినారే కళామందిర్ లో దివ్యాంగులకు మరియు వయోవృద్ధులకు ఉచిత సహాయక ఉపకరణాల పంపిణీ శిబిరంలో తెలంగాణ వికలాంగుల సహకార సంస్థ చైర్మన్ కేతిరెడ్డి వాసుదేవరెడ్డి తో కలిసి జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ న్యాలకొండ అరుణ రాఘవరెడ్డి పాల్గొన్నారు ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ మన ముఖ్యమంత్రి కెసిఆర్ గారు ప్రజల సంక్షేమానికి పెద్ద పీట వేస్తున్నారని అన్నారు.

మన తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత వృద్ధులకు 2,016 రూపాయల ఫించను, వికలాంగులకు 3,016 రూపాయల ఫించన్ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. మన ముఖ్యమంత్రి వర్యులు కెసిఆర్ ఎన్నో సంక్షేమ పథకాలను అందిస్తున్నారని కొనియాడరు. మన మంత్రివర్యులు కేటీఆర్ వారి జన్మదినం సందర్భంగా తలపెట్టిన గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమం ద్వారా వికలాంగులకు ట్రై మోటార్ వెహికల్లను పంపిణీ చేయడం జరిగిందన్నారు. గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమం ప్రారంభించిన కేటీఆర్ కి ఈ సందర్భంగా దన్యవాదాలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ భీమ్యానాయక్, మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ చక్రపాణి, మున్సిపల్ వైస్ చైర్మన్ మంచే శ్రీనివాస్, బోయినిపల్లి జెడ్పీటీసీ కత్తేరపాక ఉమ కొండయ్య, ఎంపీపీ వేణు, స్థానిక కౌన్సిలర్లు, డీడబ్ల్యూ ఓ లక్ష్మిరాజం, తదితరులు పాల్గొన్నారు.

ఏపీలో కరోనా కేసులు - ఆరోగ్యశాఖ హెల్త్ బులిటెన్

అమరావతి, జనవరి 25:కరోనా ప్రతిచోటా విలయతాండవం చేస్తోంది. కాగా ఏపీలో కరోనా కేసులు రోజు రోజుకీ పెరుగుతున్నాయి. ఈ మేరకు ఏపీ రాష్ట్ర ఆరోగ్యశాఖ హెల్త్ బులిటెన్ ని విడుదల చేసింది. కాగా ఏపీ వ్యాప్తంగా గడిచిన 24 గంటల లో కొత్తగా 13,819 కరోనా కేసులు నమోదు అయ్యాయి. దీంతో ఆంధ్ర ప్రదేశ్ లో మొత్తం పాజిటివ్ కేసుల సంఖ్య 22,08, 955 కి పెరిగింది. ఒక్క రోజు వ్యవధిలో మరో 12 మంది చనిపోవడంతో కరోనా బారిన పడి మరణించిన వారి సంఖ్య 14, 561 కి చేరింది. ప్రస్తుతం రాష్ట్రంలో 101396 యాక్టివ్ కరోనా కేసులు ఉన్నాయి. ఇక గడిచిన 24 గంటల్లో 5716 మంది బాధితులు కరోనా మహమ్మారి నుంచి కోలుకున్నారు. ఇక ఇప్పటి దాకా కరోనా బారిన పడి డిశ్చార్జ్ అయిన వారి సంఖ్య 20, 92 , 955 లక్షలకు చేరింది. ఇక నిన్న ఒక్క రోజే ఏపీలో 46, 929 కరోనా నిర్ధారణ పరీక్షలు చేయగా ఇప్పటి దాకా 3,22,34,226 కరోనా పరీక్షలు చేసినట్టు వైద్య ఆరోగ్య శాఖ ప్రకటించింది.

ఎంఎల్‌సి కవితకు శుభాకాంక్షలు తెలిపిన శ్రీనివాస్

దారూర్,జనవరి 25:: నిజామాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీగా రెండవ సారి ఏకగ్రీవంగా ఎన్నికై ఇటీవల ప్రమాణ స్వీకారం చేసిన తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు నిజామాబాద్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను ఈ రోజు హైదరాబాద్ లోని వారి నివాసంలో వికారాబాద్ జిల్లా జాగృతి అధ్యక్షులు కుమ్మరి శ్రీనివాస్ కలిశారు. ఈ సందర్భంగా కవితకు పుష్పగుచ్చాన్నిఅందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

రైతుల ఉగ్రరూపం బయట పడుతోంది: మంత్రి ప్రశాంత్ రెడ్డి

హైదరాబాద్: ఎంపీ అరవింద్‌పై జరిగిన దాడిపై మంత్రి ప్రశాంత్ రెడ్డి స్పందించారు. ఎంపీ అరవింద్ పై దాడి చేసింది పసుపు రైతులు అని, బండ్ పేపర్ మీద రాసి పసుపు బోర్డ్ తెస్తానని గెలిసిండన్నారు. రైతుల పసుపు పంట చేతికి వచ్చిందన్నారు. రైతుల ఉగ్రరూపం బయట పడుతోందని చెప్పారు. చేసింది పాపం ఆయన చేసిన తప్పుకు అనుభవించాల్సిందేనని చెప్పారు. పోలీసులు ఉదయం నుంచి ఎంపీకి రక్షణ కల్పిస్తున్నారని చెప్పారు.

తెలంగాణ ప్రభుత్వానికి కేంద్రం షాక్

హైదరాబాద్, జనవరి 25: తెలంగాణ ప్రభుత్వానికి కేంద్రం షాక్ ఇచ్చింది. శ్రీరాంసాగర్ వరదకాలువ ప్రాజెక్టుపై షోకాజ్ నోటీసులను జారీ చేసింది. పర్యావరణ అనుమతులను ఉల్లంఘించడంతో పాటు అనుమతులు లేకుండా ప్రాజెక్టులో మార్పులు చేశారని కేంద్రం పేర్కొంది. అనుమతుల ఉల్లంఘనలను ఎన్జీటీ సంయుక్త కమిటీ ధృవీకరించిందంటూ కేంద్ర పర్యావరణ శాఖ నోటీసుల్లో వెల్లడించింది. గౌరవెల్లి సర్పంచ్ రాజిరెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై సంయుక్త కమిటీని ఎన్జీటీ నియమించింది. ఉల్లంఘనలను కమిటీ ధృవీకరించింది. ప్రాజెక్టు దగ్గర నిర్మాణ పనులను చేపట్టడం లేదంటూ ఎన్జీటీకి తెలంగాణ ప్రభుత్వం నివేదించింది. తదుపరి విచారణను ఫిబ్రవరి 10కి ఎన్జీటీ వాయిదా వేసింది.

చరిత్రలో నేటినిజం

తం॥ ఉపయుప్మాంగ్లేదులపై
శిలామయపాలించబూనిశిలజన్ముంపై
ఉపుచ్చసమ్మర్పించి చరిత
ఆనరెడ్డి గ్రామచరిత్రాసు "సుకలలున్!!

(జనవరి 26 స్వాతంత్ర్య సమర యోధుడు గౌరాంగ చరణదాసు జయంతి...)

-రాధశ్రీ
సెల్: 9494481210

సమస్యల వలయంలో భారత గణతంత్ర వేడుకలు

(73వ "భారత గణతంత్ర వేడుకల" శుభ వేళ సమస్యల మందారమాల)

భరతమాత హృదయం అఖండం, అద్వీతీయం. పరాయి పాలనకు చరమగీతం పాడిన భారత పౌరులు స్వేచ్ఛాగీతాలు ఆలపిస్తూనే శుద్ధ సందర్భం. 26 జనవరి 1950 శుభ వేళ పరాయి శ్వేతజాతి పాలనకు స్వస్తి పలికి స్వతంత్ర భారతంలో తనదైన పటిష్ట భారత రాజ్యాంగం అమలులోకి రావడంతో "సార్వభౌమ సోషలిస్ట్ లౌకిక ప్రజాస్వామ్య గణతంత్ర భారతి"కి పూర్ణ స్వరాజ్యం సిద్ధించినట్లు అయ్యింది. 26 నవంబర్ 1949న భారత రాజ్యాంగాన్ని పార్లమెంట్/రాజ్యాంగ సభ ఆమోదించడం జరిగిందని మనకు తెలుసు. నేడు దేశం 73వ గణతంత్ర సంబరాలను ఘనంగా నిర్వహిస్తూ ప్రజల్లో దేశభక్తి భావనలను జాగృతం చేస్తున్నది. కరోనా మహమ్మారి కమ్మిన కారుమబ్బుల అకాలంలో కూడా గత రెండేళ్లుగా ఇండియా కొంత నిగ్రహాన్ని ప్రదర్శించి అభివృద్ధి దిశగా నడవడం సంతోషదాయకం. భారత భాగ్యాన్ని స్మరించుకుంటూ, మనల్ని వెంటాడుతున్న సమస్యలను గుర్తు చూసుకోవలసిన సందర్భమిది.

ఏడు దశాబ్దాలుగా సాధించిన ప్రగతి వెలుగులు:

గత 7 దశాబ్దాలుగా స్వతంత్ర, గణతంత్ర భారతం అభివృద్ధి దిశగా అడుగులు వడివడిగా వేసే ప్రయత్నాలు చేస్తూనే ఉన్నది. మరోవైపు దేశ నలుమూలల పలు ప్రధాన సమస్యల విషవలయాలు విస్తరిస్తూనే ఉన్నాయి. నేటి గణతంత్ర దినోత్సవ శుభసమయాన ప్రతి ఒక్కరు తాను ఎదుగుతూ దేశ సుస్థిరాభివృద్ధిలో భాగస్వామ్యం తీసుకోవలసిన అగత్యం ఏర్పడింది. వ్యవసాయ ఉత్పత్తులు, శాస్త్ర సాంకేతికాభివృద్ధి ఫలాలు, ప్రపంచంలోనే నైపుణ్య యువ దేశంగా నిలవడం, మహమ్మారులను సమర్థవంతంగా ఎదుర్కోవడం, ప్రజారోగ్య ప్రగతి, విద్య వనరులు లాంటి పలు రంగాల్లో కొంత ప్రగతి సాధించామని అంగీకరించాల్సిందే. అంతరిక్ష పరిశోధనలు, డిజిటల్ యుగ పుణాదులు, అంతర్జాతీయ గుర్తింపులు, పునరుత్పాదక శక్తి వనరులు, పారిశ్రామిక ప్రగతి రథ గమనాలు, ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ విస్తరణలు, సర్వ శక్తివంతమైన త్రివిధ దళాలు, స్మార్ట్‌ఫోన్ సంచలనాలు, ఆర్థిక పటిష్టతలు, ఆటోమొబైల్ ఉరుకులు పరుగులు, వ్యవస్థీకృత సంస్కరణలు, కృత్రిమ మేధోయుగం వైపు పయనాలు లాంటి రంగాల్లో భారతం కొంత ప్రగతిని సాధించిందనటంలో అతిశయోక్తి కాదు.

గణతంత్ర భారతి మెడలో సమస్యల మాలలు:

నేటి గణతంత్ర సంతోష సమయంలో

దేశాన్ని పలు సంక్లిష్ట సమస్యలు భారతాన్ని చుట్టుముడుతూ అభివృద్ధి నిరోధకాలుగా నిలుస్తునే ఉన్నాయి. దేశవ్యాప్తంగా అవినీతి మహమ్మారిలా విస్తరించడం, అధిక జనాభా విస్ఫోటనం, సురక్షిత నీరు ఇంకిపోవడం, వెర్రతలలు విసురుతున్న సామాజిక మాధ్యమాలు, రాక్షస రాజకీయాలు, నిరుద్యోగ దయ్యం, నిరక్షరాస్యత సంక్షోభం, కార్బన్ ఉద్గారాల చీకట్లు, పారిశుద్ధ్య కంపు, ప్రజారోగ్య తరుగు, పేదరిక సిండ్రోమ్, పలుచబడుతున్న సుపరిపాలన, రెచ్చిపోతున్న ప్రపంచీకరణ భూతం, భావ/పర్యావరణ కాలుష్య కోరలు విస్తరించడం, గాల్లో దీపాలైన మహిళా భద్రత, రెచ్చి పోతున్న అసమానతల భూతం, ఉత్తదవుతున్న ఉన్నత విద్య కలలు, మౌళిక వసతుల లోటు, రైతుల వెతలు, కూడు గూడు గుడ్డ కోసం హాహాకారాలు, శ్రమ దోపిడి శాపాలు, వలసల వెతలు లాంటి పలు తీవ్రమైన సమస్యలతో భరతమాత తీవ్ర అనారోగ్యం పాలవుతున్నది. దీనికి తోడుగా కులాల కుళ్లు, మతాల మంటలు, ప్రాంతీయ గోడలు, ఉగ్రవాదుల ఉన్మాదాలు, భాషాదురభిమానాలు, మత్తులో తూగుతున్న యువత, వరకట్న పిశాచాలు, స్వార్థ పరంపరల ఊడలు, బడుగుల బహు వేదనలు, అనైతిక రాజకీయాలు, అత్యాచార హత్యల విష శృంఖలాలు, మానవ హక్కుల ఉల్లంఘనలు, లింగ భేదభావాలు, బక్కచిక్కిన బాలలు, స్థూలకాయ సుందరులు, విలువల పతనాలు లాంటి గంభీరమైన సంక్లిష్ట సామాజిక సమస్యలతో సతమతం అవుతున్నది.

రాజ్యాంగ రచనకు ఏర్పాటు చేసిన కమిటీకి డా: బి ఆర్ అంబేద్కర్ అధ్యక్షత వహించగా సభ్యులుగా డా: రాజేంద్ర ప్రసాద్, కె యం మున్షీ, మహమ్మద్ షాదుల్లా, మాధవరావు, గోపాల స్వామి అయ్యంగార్ లాంటి దిగ్గజాలు రాజ్యాంగ రచనలో భాగస్వాములైనారు. స్వాతంత్ర్య పోరాటంలో జీవితాలను అర్పించిన మహా దేశభక్తులను స్మరించుకుంటూ, నేటి సమస్యలను ఆకలింపు చేసుకుంటూ, విశ్వ వేదికపై భారత త్రివర్ణ పతాకాన్ని రెపరెపలాడించడానికి ప్రతి ఒక్కరు కంకణబద్ధులు కావడానికి సిద్ధపడదాం. మనం ఎదుగుతూనే సమాజ ఎదుగుదలకు సహకరిద్దాం. నవ్వుతూ నవ్వులను పంచుదాం. నవ యువత నైపుణ్య శక్తి కావాలి. శిలాజ ఇంధనాలకు స్వస్తి పలికి సాంప్రదాయేతర ఇంధనాలను వినియోగించాలి. శాంతి స్థాపనలో పౌరులు భాగస్వాములు కావాలి. అసమానతల తొలగింపులో ముందడుగు వేయాలి. మహిళలను అన్ని రంగాల్లో ప్రోత్సహించాలి. కులమత సామరస్యాన్ని పెంచి పోషించాలి. నైతికతను నమ్మి నడవాలి. అమ్మాయిలో అమ్మను దర్శించాలి. వ్యవసాయ రంగానికి ఊతం ఇవ్వాలి. అక్షరాస్యతను పరిపూర్ణం చేయాలి. అంతర్జాల వలలో చిక్కకుండా తెలివిగా వినియోగించుకోవాలి. 73వ గణతంత్ర దినోత్సవ శుభవేళ పౌరసమాజం సత్కార్యాల సాధనకు సత్వరమే ప్రతిజ్ఞ చేయాలి.

జై భారత్ ; జై హింద్ ;
జై జవాన్ ; జై కిసాన్.

– డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం పై నిషేధాజ్ఞలు కొనసాగింపు

– కరీంనగర్ పోలీస్ కమీషనర్ వి సత్యనారాయణ

కరీంనగర్ జనవరి 25: (నేటినిజం ప్రతినిధి): సాధారణ పౌరులు, ప్రధానంగా మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని కరీంనగర్ కమీషనరేట్ పరిధిలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడంపై అమల్లో ఉన్న నిషేదాజ్ఞలను ఫిబ్రవరి 3వరకు పొడిగించడం జరిగిందని కరీంనగర్ పోలీస్ కమీషనర్ వి సత్యనారాయణఒక ప్రకటనలో తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి మద్యం ప్రియులు పాల్పడుతున్న ఆగడాలపై పలు ఫిర్యాధులు వస్తున్న నేపధ్యంలో ఈ చర్యలు తీసుకోవడం జరిగిందని పేర్కొన్నారు.

మద్యం సేవించి మద్యం ప్రియులు వీధుల్లో, రోడ్లపై అసభ్యపదజాలంతో మాట్లాడుతుడటం అన్ని వర్గాల ప్రజలకు ఇబ్బందిగా పరిణమించింది. మద్యంప్రియుల ఆగడాలకు కళ్ళెం వేయడంతోపాటు ప్రజల భద్రత, రక్షణ కోసం ఈ నిర్ణయం తీసుకోవడం జరిగింది. పరిస్థితుల ప్రభావం దృష్ట్యా ఈ కాల పరిమితి పొడిగించబడే అవకాశం ఉంది. ఐపిసి 188, హైదరాబాద్ నగర పోలీసు చట్టం, ఫసలీ నిబంధనలనుసరించి నిషేదాజ్ఞలు ఉల్లఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

డిజెలపై నిషేధాజ్ఞలు పొడగింపు

కరీంనగర్ కమీషనరేట్ పరిధిలో డిజె సౌండ్‌ల వినియోగంపై అమల్లో ఉన్న నిషేదాజ్ఞలను ఫిబ్రవరి 3వరకు పొడగించడం జరిగిందని పోలీస్ కమీషనర్ వి సత్యనారాయణ తెలిపారు. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. చిన్నపిల్లలు, వృద్దులు, రోగులు, విద్యార్థుల విద్యాభ్యాసానికి భంగం కలుగకుండా శబ్దకాలుష్యం నుండి కాపాడేందుకు భారీ సౌండ్‌లతో కూడిన డిజె సౌండ్‌ల వినియోగంపై నిషేదాజ్ఞలు విధించడం జరిగిందని పేర్కొన్నారు.

వివిధ కార్యక్రమాల సందర్భంగా ప్రజల సమీకరణ, ప్రదర్శనల కోసం డిజె సౌండ్‌లను వినియోగిస్తున్న విషయం విదితమే. వివిధ కార్యక్రమాల నిర్వాహణకు మైక్‌సెట్ వినియోగం తప్పనిసరి అనిపిస్తే సంబంధిత డివిజన్ ఎసిపిల అనుమతి పొందాలని సూచించారు. ఏ ఏ ప్రాంతాల్లో ఏమేరకు ఏ స్థాయిలో మైక్‌సెట్‌లు వినియోగించాలో పరిమితులున్నాయని పేర్కొన్నారు. కమీషనరేట్ పరిధిలో ఇప్పటి వరకు డిజెల వినియోగంపై యజమానులకు అవగాహన కల్పించడం జరిగిందని, పరిస్థితుల ప్రభావం దృష్ట్యా ఈ కాల పరిమితి పొడిగించబడే అవకాశం ఉంది. నిషేదాజ్ఞలు ఉల్లఘించి వారిపై ఐపిసి 188, హైదరాబాద్ నగర పోలీసుచట్టం, ఫసలి నిబంధనలనుసరించి చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

2022 గణతంత్ర దినోత్సవం సందర్భంగా అగ్నిమాపక సేవ, హోంగార్డు (హెచ్ జి) మరియు సివిల్ డిఫెన్స్ (సీడీ) సిబ్బంది కి రాష్ట్రపతి పతకాలు

న్యూఢిల్లీ, జనవరి 25:విధి నిర్వహణలో ప్రతిభ పాటవాలను ప్రదర్శించిన అగ్నిమాపక సేవ, హోంగార్డు (హెచ్ జి) మరియు సివిల్ డిఫెన్స్ (సీడీ) సిబ్బందికి ప్రతి సంవత్సరం గణతంత్ర మరియు స్వాతంత్ర్య దినోత్సవం నాడు రాష్ట్రపతి శౌర్య పతకం, రాష్ట్రపతి విశిష్ట సేవా పతకం తో పాటు శౌర్య పతకాలు ప్రధానం చేయడం జరుగుతుంది.

2022 గణతంత్ర దినోత్సవం సందర్భంగా 42 మంది అగ్నిమాపక సిబ్బందికి ఫైర్ సర్వీస్ పతకాలు లభించాయి .

విధి నిర్వహణలో అత్యుత్తమ ప్రతిభ పాటవాలను ప్రదర్శించిన ఒక వ్యక్తికి రాష్ట్రపతి ఫైర్ సర్వీస్ పతకం, ఇద్దరికి ఫైర్ సర్వీస్ శౌర్య పతకం లభించాయి.

విధి నిర్వహణలో అత్యుత్తమ ప్రతిభ పాటవాలను ప్రదర్శించిన సిబ్బందికి ప్రధానం చేసే రాష్ట్రపతి ఫైర్ సర్వీస్ మెడల్ ను ఈ ఏడాది తొమ్మిది మంది సిబ్బంది స్వీకరిస్తారు. విధి నిర్వహణలో అత్యుత్తమ ప్రతిభ పాటవాలను ప్రదర్శించిన సిబ్బందికి ప్రధానం చేసే రాష్ట్రపతి సేవా పతకాన్ని ఈ ఏడాది 30 మందికి ప్రధానం చేయడం జరుగుతుంది.

వీటితో పాటు 2022 గణతంత్ర దినోత్సవం సందర్భంగా 25 మంది హోంగార్డు సిబ్బంది, సివిల్ డిఫెన్స్ వాలంటీర్లకు పతకాలు ప్రదానం చేస్తారు. వీటిలో ప్రతిభావంతమైన హోంగార్డుల సేవకు గుర్తుగా అందించే రాష్ట్రపతి హోంగార్డు విశిష్ట సేవ మరియు పౌర రక్షణ పతకం ఉన్నాయి. ఇద్దరు హోం గార్డులు, మరియు 23 మంది సివిల్ డిఫెన్స్ వాలంటీర్లకు వీటిని ప్రదానం చేస్తారు.

పతకాలకు ఎంపికైన హోంగార్డులు, సివిల్ డిఫెన్స్ వాలంటీర్ల జాబితా కింద పొందుపరచడం జరిగింది.

హిమాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి సహాయ నిధికి కోటి రూపాయలు అందజేసిన ఎన్‌హెచ్ పిసి

న్యూఢిల్లీ, జనవరి 25:ఎన్.హెచ్.పి.సి సిఎండి శ్రీ ఎ.కె.సింగ్, హిమాచల్ ప్రదేశ్‌ముఖ్యమంత్రి శ్రీ జైరామ్ ఠాకూర్‌కు ముఖ్యమంత్రి సహాయ నిధికి కోటి రూపాయల చెల్లింపు సూచన పత్రాన్ని ఎన్.హెచ్.పి.సి తరఫున సిమ్లాలో 23.01.2022 న అందజేశారు. ప్రకృతి వైపరీత్యాలు, లేదా రాష్ట్రంలో ఏదైనా విపత్తు సంభవించినపుడు ఈ మొత్తాన్ని బాధితులకు తక్షణ ఉపశమనం కలిగించేందుకు ,ప్రజలకు నష్టాన్ని తగ్గించేందుకు వినియోగిస్తారు. ప్రతికూల పరిస్థితులలో మానవతా సహాయంగా కూడా దీనిని వినియోగిస్తారు.

500 మెగా వాట్ల దుగర్ హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్టు పనులను వేగవంతం చేయాల్సిందిగా ముఖ్యమంత్రి, ఎన్.హెచ్.పి.సి సిఎండిని కోరారు. ప్రాజెక్టు సత్వరం పూర్తి చేయడానికి అవసరమైన క్లియరెన్సులకు ఎన్.హెచ్‌పిసికి మద్దతు నివ్వనున్నట్టు ఆయన హామీ ఇచ్చారు. రాష్ట్రంలో పంప్‌డ్ స్టోరేజి ప్రాజెక్టులను చేపట్టవలసిందిగా ముఖ్యమంత్రి, ఎన్.హెచ్.పి.సిని కోరారు. ఈ సమావేశంలో హిమాచల్ ప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామ్ సుభాగ్ సింగ్ కూడా పాల్గొన్నారు.

ఎలక్ట్రానిక్స్ & ఐటీ మంత్రిత్వ శాఖ ఎలక్ట్రానిక్స్ తయారీపై వాల్యూమ్ ఆఫ్ విజన్ రెండో డాక్యుమెంట్‌ను విడుదల

న్యూఢిల్లీ, జనవరి 25:మినిస్ట్రీ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఐసియాతో కలిసి, ఎలక్ట్రానిక్స్ సెక్టార్ కోసం 5 సంవత్సరాల రోడ్‌మ్యాప్, విజన్ డాక్యుమెంట్‌ను "2026 నాటికి 300 బిలియన్ డాలర్ల విలువైన సస్టైనబుల్ ఎలక్ట్రానిక్స్ తయారీ ఉ ఎగుమతులు" పేరుతో విడుదల చేసింది. ఈ రోడ్‌మ్యాప్ రెండు–భాగాలుగా ఉంటుంది. ఇందులో విజన్ డాక్యుమెంట్ రెండవది. – ఇందులో మొదటిది "ఇండియా ఎలక్ట్రానిక్స్ ఎగుమతుల జీవీసీలలో వాటాను పెంచడం" పేరుతో నవంబర్ 2021లో విడుదల చేయడం జరిగింది. ఎలక్ట్రానిక్స్ తయారీని ప్రస్తుత 75 బిలియన్ డాలర్ల నుండి 300 బిలియన్ డాలర్లకు పెంచేలా మనదేశాన్ని ఎలక్ట్రానిక్స్ తయారీ పవర్‌హౌస్‌గా మార్చడానికి దారితీసే వివిధ ఉత్పత్తుల కోసం ఈ నివేదిక ఏడాది వారీగా ఉత్పత్తి అంచనాలను అందిస్తుంది. ఎలక్ట్రానిక్స్ తయారీలో భారతదేశ వృద్ధికి దారితీసే కీలక ఉత్పత్తులలో మొబైల్ ఫోన్‌లు, ఐటీ హార్డ్‌వేర్ (ల్యాప్‌టాప్‌లు, టాబ్లెట్‌లు), కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్ (టీవీ ఆడియో), ఇండస్ట్రియల్ ఎలక్ట్రానిక్స్, ఆటో ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రానిక్ భాగాలు, ఎల్ఈడీ లైటింగ్, స్ట్రాటజిక్ ఎలక్ట్రానిక్స్, పీసీబీఏ ఉన్నాయి. వీటిలో ధరించగలిగేవి, వినగలిగే టెలికాం పరికరాలు కూడా (చార్ట్ చూడండి) ఉన్నాయి. మొబైల్ తయారీ మార్కెట్ 100 బిలియన్ డాలర్ల వార్షిక ఉత్పత్తిని దాటగలదని అంచనా. ఇది– ప్రస్తుతం 30 బిలియన్ డాలర్ల నుండి దాదాపు 40 శాతం పెరుగుతుందన్నది మరో అంచనా. త్వరగా డాక్యుమెంట్లు , పాలసీ ఫ్రేమ్‌వర్క్ అంశాలను బయటకు తీసుకురావడంలో కృషి చేసినందుకు ఎలక్ట్రానిక్స్ ఉ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ మొత్తం బృందాన్ని కేంద్ర ఎలక్ట్రానిక్స్ ఉ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రి అశ్విని వైష్ణవ్ ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో, వైష్ణవ్ ఈ సందర్భంగా ఇటీవల తనతో ఇంటరాక్షన్ సమయంలో పరిశ్రమ ప్రముఖులు లేవనెత్తిన కొన్ని అంశాలను కూడా ప్రస్తావించారు. మొబైల్ తయారీలో ద్వంద్వ నిబంధనల సమస్యపై పరిశ్రమ ఆందోళనలను ప్రస్తావిస్తూ, టెలికాం శాఖ మొబైల్ తయారీలోకి ప్రవేశించబోదని, మొబైల్ తయారీ నియంత్రణ విధానం అలాగే ఉంటుందని మంత్రి స్పష్టం చేశారు.ఈ సందర్భంగా కేంద్ర ఎలక్ట్రానిక్స్ ఉ ఐటీ, స్కిల్ డెవలప్‌మెంట్ ఉ ఎంట్రప్రెన్యూర్‌షిప్ శాఖ మంత్రి రాజీవ్ చంద్రశేఖర్ మాట్లాడుతూ, ఇటీవల వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్‌లో ప్రధాన మంత్రి చేసిన ప్రకటనకు అనుగుణంగా భారతదేశంలో ఎలక్ట్రానిక్స్ పరిశ్రమను విస్తృతం చేయడంపై తమ మంత్రిత్వ శాఖ దృష్టి సారిస్తోందని అన్నారు. సప్లై చెయిన్‌లలో భారతదేశం నమ్మకమైన విశ్వసనీయ భాగస్వామిగా ఎదుగుతోందని అన్నారు. ఈ సందర్భంగా విడుదల చేసిన విజన్ డాక్యుమెంట్ వాల్యూమ్?–2 లక్ష్యం గురించి రాజీవ్ చంద్రశేఖర్ మాట్లాడుతూ, "కొత్త మార్కెట్‌లు, కొత్త కస్టమర్‌లను సంపాదించి గ్లోబల్ వాల్యూ చైన్ (జీవీసీ)లో భాగంగా మారటమే 2వ దశ లక్ష్యం. ఎలక్ట్రానిక్స్ తయారీకి సంబంధించిన 1వ వాల్యూమ్‌తో పాటు ఈ వాల్యూమ్, ప్రభుత్వం, పరిశ్రమల మధ్య గంటల కొద్దీ లోతైన చర్చల అనంతరం తీసుకున్న నిర్ణయాలను వివరిస్తుంది. లక్ష్యాన్ని నిర్దేశించడం, వివరణాత్మక వ్యూహాన్ని రూపొందించడానికి ఇది అద్భుతమైన ఉదాహరణ. వాల్యూమ్ ఆఫ్ విజన్ డాక్యుమెంట్‌లోని సంఖ్యలు ఎలక్ట్రానిక్స్ రంగంలో కంపెనీలకు అద్భుతమైన అవకాశాలు ఉన్నాయని ఉదాహరణలతో సహా నిర్ధారిస్తున్నాయి"అని ఆయన అన్నారు. ఇందుకు డిజిటల్ వినియోగం, వృద్ధి ప్రపంచ విలువ గొలుసుల వైవిధ్యం పెరుగుదల అనే రెండు కారకాలు ముఖ్యమని వివరించారు. రాబోయే 5 సంవత్సరాలలో దేశీయ ఎలక్ట్రానిక్స్ మార్కెట్ 65 బిలియన్ డాలర్ల నుండి 180 బిలియన్ డాలర్లకు పెరుగుతుందని అంచనా. 2026 నాటికి భారతదేశం నుంచి 2–3 అగ్రశ్రేణి ఎగుమతులలో ఎలక్ట్రానిక్స్ కూడా ఉంటాయి. మొత్తం 300 బిలియన్ డాలర్లలో, ఎగుమతులు 2021–?22లో అంచనా వేసిన 15 బిలియన్ డాలర్ల నుండి 2026 నాటికి 120 బిలియన్ డాలర్లకు పెరుగుతాయని ఈ డాక్యుమెంట్ పేర్కొంది. 300 బిలియన్ డాలర్ల లక్ష్యాన్ని చేరుకోవడానికి ఐదు–భాగాల వ్యూహం పనిచేస్తుంది. "ఆల్ ఆఫ్ గవర్నమెంట్" విధానం ఆధారంగా, భారతదేశంలో ఎలక్ట్రానిక్స్ తయారీని విస్తృతం చేయడం, భారీగా చేయడంపై దృష్టి పెడతారు. ఇంటర్నేషనల్ ఎలక్ట్రానిక్స్ తయారీదారులు/బ్రాండ్‌లను ఆకర్షించడం ద్వారా పోటీతత్వాన్ని స్థాయిని పెంపొందించడం, సబ్–అసెంబ్లీలు కాంపోనెంట్ ఎకోసిస్టమ్‌ను మార్చడం అభివృద్ధి చేయడం, డిజైన్ పర్యావరణ వ్యవస్థను నిర్మించడం, భారతీయ ఛాంపియన్‌లను ప్రోత్సహించడం భారతదేశం ఎదుర్కొంటున్న వ్యయ సమస్యలను క్రమంగా తొలగించడం ద్వారా లక్ష్యాలను సాధిస్తారు. 300 బిలియన్ డాలర్ల ఎలక్ట్రానిక్స్ తయారీలో భాగంగా సెమికండక్టర్ డిస్‌ప్లే, ఎకోసిస్టమ్‌ను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రభుత్వం 10 బిలియన్ డాలర్ల విలువైన పీఎల్ఐ పథకాన్ని ప్రకటించింది. సెమికండక్టర్ డిజైన్, స్మార్ట్‌ఫోన్‌లు, ఐటీ హార్డ్‌వేర్ కాంపోనెంట్‌ల కోసం – నాలుగు పీఎల్ఐ పథకాల ద్వారా ప్రభుత్వం వచ్చే 6 సంవత్సరాలలో దాదాపు 17 బిలియన్ డాలర్ల పెట్టుబడికి కట్టుబడి ఉంది. విజన్ డాక్యుమెంట్.. ఎలక్ట్రానిక్స్ రంగంలో సమగ్ర దేశీయ విలువ జోడింపుపై దృష్టి సారించాల్సిన ఆవశ్యకతపై బలమైన సిఫార్సులు చేసింది. భారతదేశం ప్రస్తుతం ఉన్న స్థితి నుండి చైనా, వియత్నాం వంటి దేశాలతో పోటీ పడేందుకు సిద్ధంగా ఉంది. గ్లోబల్ కంపెనీలతో పాటు భారతీయ ఛాంపియన్లు పోషించే కీలక పాత్ర ప్రాముఖ్యతను కూడా ఇది వివరిస్తుంది. ఇది రెండూ ఇప్పటికే పీఎల్ఐ పథకాలలో భాగమై ఉన్నాయి.

300 బిలియన్ డాలర్ల ఎలక్ట్రానిక్స్ తయారీకి భారత్‌ను దారిలో పెట్టేందుకు ఎలక్ట్రానిక్ కాంపోనెంట్స్‌పై పోటీ టారిఫ్ నిర్మాణాన్ని, ఇతర ఇబ్బందులను తొలగించాలని నివేదిక కోరింది. పోటీతత్వం, కొన్ని రంగాలకు కొత్త సవరించిన ప్రోత్సాహక పథకాలు, స్థిరత్వం సులభంగా వ్యాపారం చేయడం వంటి సమస్యలను పరిష్కరించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేసింది. ఆర్థిక వ్యవస్థల మద్దతుతో "విజేత అందరినీ అంగీకరిస్తుంది" వ్యూహాన్ని నివేదిక సిఫార్సు చేస్తుంది.

ఓటు హక్కు సద్వినియోగనికి పలు సౌకర్యలు !

మెదక్, జనవరి 25 (నేటి నిజం ప్రతినిధి) ఓటర్లలలో అవగాహన పెంపొందించుటకు భారత ఎన్నికల కమిషన్ ప్రతి సంవత్సరం ఒక ప్రత్యేక అంశంతో వినూత్న కార్యక్రమాలు చేపట్టడంతో పాటు ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకొనుటకు పలు సౌకర్యాలు కల్పిస్తున్నదని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్ అన్నారు. ఈ సంవత్సరం ఎన్నికల కమిషన్ అందరి భాగస్వామ్యంతో అందరిని కలుపుకొని ఎన్నికలు నిర్వహించాలనే అంశంతో వికలాంగులు, వృద్దులు, లింగమార్పిడి, అట్టడుగు వర్గాలకి ఎన్నికల ప్రక్రియలో భాగస్వామ్యులను చేస్తున్నదని అన్నారు. 12 వ జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా మంగళవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడుతూ ఏ ఒక్క ఓటరు నమోదు కాకుండా ఉండిపోకూడదన్న ఉద్దేశంతో ఎన్నికల కమిషన్ ఏటా జాతీయ ఓటరు దినోత్సవాన్ని 18 సంవత్సరాలు నిండిన ప్రతి యువత ఓటరుగా నమోదు చేయడంతో పాటు ఎన్నికల ప్రక్రియలో చురుకుగా పాల్గొనేలా, దేశ పౌరునిగా బాధ్యతతో ఓటు వేసేలా అవగాహన కల్పిస్తున్నది అన్నారు. ఎన్నికల కమిషన్ తీసుకుంటున్న వినూత్న నిర్ణయాల వళ్ళ ప్రజలలో చైతన్యం వస్తున్నదని ఇటీవల గ్రామీణ ప్రాంతాలతో పాటు పట్టణ ప్రాంతాలలో కూడా ఓట శాతం పెరుగుతున్నదని అన్నారు. స్వీప్ ద్వారా నిర్వహిస్తున్న పలు చైతన్య కార్యక్రమాలు సత్ఫలితాలనిస్తున్నాయని మన జిల్లాలో 1,938 మంది కొత్తగా ఓటర్లుగా నమోదు చేసుకున్నారని అన్నారు. ప్రధానంగా మన జిల్లాలో ఓటరు హెల్ప్ లైన్ యాప్ ను బాగా ఉపయోగించుకున్నారని, ఇటీవల జిల్లాలో పర్యటించిన రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి శశాంక్ గోయల్ , రోల్ పరిశీలకులు శైలజా రామయ్యర్ ప్రసంశించారని అన్నారు. గతంలో ఎన్నికల సమయంలోనే ఓటరు నమోదు కొనసాగేది కానీ నేడు నిరంతరంగా నమోదు కార్యక్రమం జరుగుతున్నదని, డిజిటల్ టెక్నలాజి వచ్చిన తరువాత మొబైల్ లోనే ఓటరు నమోదు, నియోజక వర్గం మార్పు వంటివి చేసుకునే అవకాశమొచ్చినదని, యువత ఈ యాప్ ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. దేశ భవిష్యత్తును, ప్రజాస్వామ్యాన్ని కాపాడడానికి రాజ్యాంగం మనకు కల్పించిన హక్కు ఓటు అని, నూతనంగా ఓటరుగా నమోదైన యువత ఓటు హక్కును గర్వంగా భావించి బాధ్యాతాయుతంగా ఎన్నికల ప్రక్రియలో పాల్గొని విజ్ఞతతో మంచి నాయకున్ని ఎన్నుకోవాలని సూచించారు.

అదనపు కలెక్టర్ రమేష్ మాట్లాడుతూ లిటరసి క్లబ్బుల ద్వారా కళాశాల, పాఠశాల స్థాయిలో చైతన్య కార్యక్రమాలు చేపట్టడం ద్వారా పట్టాన ప్రాంతాలలో నమోదు పెరగడంతో పాటు ఓటింగ్ శాతం కూడా పెరిగిందని అన్నారు. 80 శాతం పైగా ఓటింగు జరిగితేనే సమర్థవంతమైన ప్రజాస్వామ్యాన్ని ఏర్పాటు చేసుకున్నట్లని, ఆ దిశగా ప్రతి ఒక్కరు భాధ్యతగా ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు.

ఈ సంధర్భంగా ఓటర్లను చైతన్య పరచండంలో, ఓటరు నమోదు, ఎన్నికల ప్రక్రియలో ఉత్తమ సేవలందినించిన పలువురికి అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్, రమేష్ లు ప్రశంసా పత్రాలు అందజేశారు. ప్రశంసాపత్రాలు అందుకున్న వారి వివరాలు... ఉత్తమ ఎలక్టోరల్ లిటరసీ క్లబు గా మాక్ పోల్ నిర్వహించి అవగాహన కలిగించినందుకు గాను నిజాంపేట్ జెడ్.పి .హెచ్.ఎస్., ఉత్తమ క్యాంపస్ అంబాసిడర్ గా ,నరసాపూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల లెక్చరర్ దశమ్మ, విద్యార్థి సుప్రియ, కొల్చారం జూనియర్ కళాళాశాల లెక్చరర్ గంగ, విద్యార్థి రోజా, వంద మంది ఓటర్లను నమోదు చేసినందుకు గాను నరసాపూర్ బి.వి.ఆర్.ఐ.టి. కళాశాలకు ఉత్తమ ఓటరు చైతన్య ఫోరమ్ గా ప్రశంసా పత్రాలు అందజేశారు. అదేవిధంగా ఓటరు చైతన్య కార్యక్రమలు నిర్వహించినందుకు గాను స్వీప్ నోడల్ అధికారి రాజి రెడ్డి, ఎన్నికల ప్రక్రియలో చురుకుగా పాల్గొన్న ఉప తహశీల్దార్ నాగవర్ధన్, ప్రసాద్ , ఈడియెమ్ సందీప్, నరేష్, రవి, రాజ్ కిరణ్, రాజ్ కుమార్, రవీందర్ లతో పాటు ఉత్తమ బ్లాక్ స్థాయి అధికారులైన నాగలక్ష్మి, అరుణ లకు ప్రశంసా పత్రాలు అందజేశారు. అంతకు ముందు జాతి, కుల,మత, భాష , ఇతర ఒత్తిడులకు ప్రభావితం కాకుండా ప్రజాస్వామ్యం పై విశ్వాసంతో ప్రతి ఎన్నికలో నిర్భయంగా ఓటు వేస్తామని అదనపు కలెక్టర్ అందరిచే ప్రతిజ్ఞ చేయించారు.

అనంతరం నూతన ఓటరుదారులకు ఫోటో ఎపిక్ కార్డు కిట్లను అందజేశారు.

ఈ కార్యక్రమంలో డి.ఆర్.డి.ఓ. శ్రీనివాస్, డి.ఈ.ఓ. రమేష్ కుమార్, జిల్లా వ్యవసాయ శాఖాధికారి పరశురామ్ నాయక్, ఎలక్షన్ సూపరింటెండెంట్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విజయగాథ-ఎంటర్‌ప్రైజ్ ఉద్యమం ఉదయం రిజిస్ట్రేషన్‌తో ముందుకు సాగుతోంది

న్యూఢిల్లీ, జనవరి 25:నెక్సస్ ప్రైవేట్ లిమిటెడ్‌కు చెంద

జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ వేడుకల్లో భాగంగా 'ఉమాంగ్' రంగోలి ఉత్సవాలు

న్యూఢిల్లీ, జనవరి 25:స్వాతంత్ర్యం పొందిన తరువాత భారతావని సాధించిన విజయాలకు గుర్తుగా నిర్వహిస్తున్న ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ ఉత్సవాల్లో భాగంగా ఈ రోజు (2022 జనవరి 24) దేశం వివిధ ప్రాంతాల్లో సాంస్కృతిక మంత్రిత్వ శాఖ 'ఉమాంగ్' రంగోలి ఉత్సవాలు నిర్వహించింది. ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ ఉత్సవాల్లో భాగంగా వివిధ మంత్రిత్వ శాఖలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయి. ప్రతి ఏడాది జనవరి 24వ తేదీని జాతీయ బాలికల దినోత్సవంగా నిర్వహించడం జరుగుతోంది. ఈ ఏడాది ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ ఉత్సవాల్లో భాగంగా జాతీయ బాలికా దినోత్సవ వేడుకలు జరిగాయి. స్వాతంత్ర్య సమర యుద్ధంలో మహిళలు పోషించిన పాత్రను స్మరిస్తూ ఈ కార్యక్రమాలను నిర్వహించారు. స్వాతంత్ర్య సమర యుద్ధంలో పాల్గొన్న మహిళలు, స్వాతంత్ర్య సమర యుద్ధంలో మహిళలు పోషించిన పాత్రకు ప్రతిబింబించే విధంగా పోటీల్లో పాల్గొన్న మహిళలు రహదారులు, కూడలిలో ముగ్గులు వేశారు. 19 రాష్ట్రాల్లో 70 కి పైగా ప్రాంతాల్లో ఈ పోటీలను నిర్వహించారు. 75 సంవత్సరాల ప్రగతి శీల భారతదేశ నిర్మాణంలో మహిళలు పోషించిన పాత్రకు గుర్తు చేస్తూ బాలికా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.

దేశంలో ఆడపిల్లల ప్రాముఖ్యత, వారి హక్కులపై ప్రజలకు అవగాహన కల్పించాలన్న లక్ష్యంతో బాలికల దినోత్సవం జరుగుతోంది. ఈ కార్యక్రమం 'బేటీ బచావో, బేటీ పడావో', 'బేటీ జిందాబాద్' మొదలైన కార్యక్రమాలపై ప్రజల్లో అవగాహన కల్పిస్తోంది. లింగ వివక్షకు తావులేకుండా ప్రతి ఆడపిల్ల ఎదుగుదల, కలలు కనే స్వేచ్ఛ , కలల సాకారానికి తగిన అవకాశాలు కల్పించాలన్న అంశాన్ని బాలికల దినోత్సవం గుర్తు చేస్తుంది.

స్వాతంత్ర్య భారతావని కోసం పోరాడిన స్వాతంత్ర సమరయోధుల కుటుంబీకులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ అపురూప సంఘటనకు మధ్యప్రదేశ్‌లోని రాజ్‌గఢ్ వేదిక అయ్యింది. ఇక్కడ జరిగిన కార్యక్రమంలో కున్వర్ చైన్ సింగ్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. కున్వర్ చైన్ సింగ్ 1824లో బ్రిటిష్ వారితో పోరాడిన నర్సింగ్‌ఘర్ యువరాజు మరియు భారతదేశపు మొదటి స్వాతంత్ర్య సమరయోధులలో ఒకరు. జౌన్‌పూర్‌లో జరిగిన 'ఉమంగ్ రంగోలి ఉత్సవ్' లో జాన్‌పూర్‌కు చెందిన స్వాతంత్ర్య సమరయోధుడు రామేశ్వర ప్రసాద్ సింగ్ భార్య 119 ఏళ్ల మహారాణి దేవి జీ పాల్గొన్నారు.మహారాణి దేవి జీ సమక్షంలో కార్యక్రమం ఉత్సాహంగా సాగింది.

ఈ కార్యక్రమంలో #unityincreativity ఛాలెంజ్‌లో పాల్గొన్న కళాకారుల సంస్థలు మరియు వివిధ విశ్వవిద్యాలయాలు, పాఠశాలల విద్యార్థులు కూడా పాల్గొన్నారు. స్థానిక ప్రజలు ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొని 'జన్ భాగీ దారి" బాలికల శక్తి' కి తమ సంఘీభావాన్ని తెలిపారు.

కె.జి.బి.వి. విద్యాలయాలలో ఖాళీల భర్తీ కి దరఖాస్తుల స్వీకరణ

మెదక్, జనవరి 25 (నేటి నిజం ప్రతినిధి) జిల్లాలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలలో ఖాళీగా ఉన్న అకౌంటంట్, ఏ.యెన్.ఏం. ఉద్యోగాల భర్తీకై అర్హులైన మహిళా అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని సమగ్ర శిక్ష ఎస్సీ అఫిషియో జిల్లా ప్రాజెక్ట్ అధికారి, జిల్లా విద్యాశాఖాధికారి రమేష్ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోనై సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో నడపబడుచున్న కె.జి.బి.వి. విద్యాలయంలో మూడు అకౌంటంట్, 4 ఏ.యెన్.ఏం. పోస్టులు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. కొల్చారం, వెల్దుర్తి, కోమటిపల్లి, చిప్పలతుర్తి కె.జి.బి.వి. లలో ఒక్కో ఏ.యెన్.ఏం చొప్పున, శివంపేట్, చిప్పలగతుర్తి, చేగుంట లలో ఒక్కో అకౌంటెంట్ చొప్పున పోస్టులు ఖాళీలుగా ఉన్నాయని అయన వివరించారు. ఏ.యెన్.ఏం. పోస్టులకు ప్రభుత్వ గుర్తింపు పొందిన సంస్థ నుండి ఏ.యెన్.ఏం. శిక్షణ సర్టిఫికెట్, అకౌంటెంట్ లకైతే కామర్స్ లో డిగ్రీ తో పాటు బేసిక్ కంప్యూటర్ లో నైపుణ్యం కలిగి ఉండాలని అన్నారు. అభ్యర్థులు జిల్లాకు చెందిన వారి 18-35 సంవత్సరాల లోపు వయస్సు కలిగి ఉండాలని అన్నారు. కాంట్రాక్ట్ పద్ధతిలో 11 మాసాల కోసం నియామకం జరిగే ఇట్టి పోస్టులకు ఆసక్తి గల మహిళా అభ్యర్థులు దరఖాస్తు ఫారంతో పాటు విద్యార్హతలు, బోనఫైడ్, కుల, రెసిడెన్షియల్ ధ్రువపత్రాలతో ఈ నెల 31 సాయంత్రం 5 గంట్లలోగా జిల్లా మెదక్ లోని జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయానికి చేరునట్లు పంపాలని రమేష్ సూచించారు. వివరాలకు 7981856798, 7893308762 లేదా 9492039644 నెంబర్లకు సంప్రదించాలని సూచించారు.

మార్చి లోగా మిగిలి ఉన్న 1.5 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ఎఫ్.సి.ఐ. గోదాములకు తరలించాలి అదనపు కలెక్టర్ రమేష్.

మెదక్, జనవరి 25 (నేటి నిజం ప్రతినిధి) గత రబీ సీజనులో కొనుగోలు చేసిన ధాన్యంలో ఇంకా మిగిలి ఉన్న లక్షన్నర మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని వచ్చే మార్చి లోగా కస్టమ్డ్ మిల్లింగ్ బియ్యం (ఆఓఖీ) చేసి ఎఫ్.సి.ఐ. గోదాములకు తరలించవలసినదిగా అదనపు కలెక్టర్ రమేష్ రైస్ మిల్లర్లను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో రైస్ మిల్లర్లతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ గత ఖరీఫ్ సీజనులో 4 లక్షల 42 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చెయ్యగా అందులో కస్టమ్డ్ మిల్లింగ్ రైస్ 2 లక్షల 92 వేల మెట్రిక్ టన్నులని, కాగా 1 లక్ష 42 వేల మెట్రిక్ టన్నుల బియ్యం డెలివరీ జరిగిందని అన్నారు. మిగిలిన లక్షన్నర మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని మార్చ్ నాటికి మిల్లింగ్ చేసి డెలివరీ చేయవలసినదిగా సూచించారు. బియ్యంలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, అజాగ్రత్త వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ముఖ్యంగా ధాన్యం భద్రపరిచే గోదాం మేనేజర్లు, రైస్ పూల్ చేసే క్వాలిటీ ఇన్స్పెక్టర్లు జాగ్రత్తగా వ్యవహరించాలని, ఎట్టి పరిస్థితులలోను పాడైన బియ్యం చౌక ధరల దుకాణాలకు వెళ్లకుండా చూడాలని అన్నారు. రైస్ మిల్లుల వారీగా సమీక్షిస్తూ కస్టమ్డ్ మిల్లింగ్ వేగవంతం చేయాలని, తగినన్ని గన్ని బ్యాగులు సమకూర్చడంతో పాటు ధాన్యం భద్రపర్చుటకు స్థలం ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.

ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనివాస్, రైస్ మిల్లుల జిల్లా అధ్యక్షులు చంద్ర పాల్, వివిధ రైస్ మిల్లుల యజమానులు పాల్గొన్నారు.

కొవిడ్ సర్టిఫికెట్ పై ప్రధాని ఫొటో ఉండొచ్చు.. అది ప్రకటన కిందకు రాదన్న కేరళ హైకోర్టు

న్యూఢిల్లీ, జనవరి 25:కొవిడ్ వ్యాక్సిన్ సర్టిఫికేట్‌లపై ప్రధాని మోడీ ఫొటో ఉండడాన్ని వ్యతిరేకిస్తూ కొంతమంది కోర్టుకు వెళ్లారు. ఈ వివాదాస్పద అంశంపై పిటిషన్ ను స్వీకరించేందుకు కేరళ హైకోర్టు అడివిజన్ బెంచ్ అప్పీల్‌ను తిరస్కరించింది. అంతకుముందు సింగిల్ బెంచ్ ఈ పిటిషన్‌ను విచారించింది. కాగా, అప్పీలుదారుని తప్పుపట్టింది కోర్టు.- అతనిపై భారీ జరిమానా విధించేత వరకు వెళ్లింది.ఇవ్వాల ఈ పిటిషన్‌ను తిరస్కరించిన కేరళ హైకోర్టు ప్రధాని ఫొటోల వినియోగాన్ని ప్రకటనగా పరిగణించలేమని పేర్కొంది. టీకాలకు సంబంధించి సందేశం ఇచ్చే హక్కు దేశ ప్రధానికి ఉందని కోర్టు పేర్కొంది. కాగా, సింగిల్ బెంచ్ కూడా ఇంతకుముందు ఈ రిట్ పిటిషన్ విచారణ సందర్భంగా ఇది పనికిమాలిన చర్యగా పేర్కొంది.

ఏషియన్ గేమ్స్ స్క్వాష్‌లో మెరుగైన ఫలితాలను సాధించేందుకు క్రిస్ వాకర్ నియామకాన్ని ఆమోదించిన మంత్రిత్వ శాఖ

న్యూఢిల్లీ, జనవరి 25:ఈ ఏడాదిలో జరుగనున్న ఏషియన్ గేమ్స్ లో పాల్గొనున్న భారతీయ స్క్వాష్ టీమ్కు శిక్షణను ఇచ్చేందుకు విదేశీ కోచ్ గా ప్రపంచ స్క్వాష్ చాంపియన్‌షిప్స్ లో రెండుసార్లు పతకాన్ని సాధించిన క్రిస్ వాకర్‌ను నియమించేందుకు యువజన వ్యవహారాలు, క్రీడా మంత్రిత్వ శాఖ ఆమెదాన్ని తెలిపింది. స్క్వాష్, సైక్లింగ్‌లలో ఇంగ్లాండుకు ప్రాతినిధ్య వహించిన వాకర్ ను 16వారాల పాటు శిక్షణను ఇచ్చేందుకు నియమిస్తారు.

మాజీ ఇంగ్లాండ్ కెప్టెన్ వాకర్ నియమాకాన్ని స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ఎంపిక కమిటీ, స్క్వాష్ రాకెట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా సూచించాయి. మార్క్ కెయిన్స్‌తో కలిసి అతడు ప్రారంభ ప్రపంచ డబుల్స్ స్క్వాష్ చాంపియన్‌షిప్‌ను అతడు 1997లో గెలుచుకున్నాడు. అనంతరం యునైటెడ్ స్టేట్స్‌లో స్థిరపడిన అతడు ఆమెరికన్ టీంకు జాతీయ కోచ్ స్థాయికి ఎదిగాడు.

ప్రపంచ డబల్స్, కామన్‌వెల్త్ క్రీడలు, ఏషియన్ క్రీడల ఉన్న ముఖ్య ఏడాదిలో భారతీయ టీంతో కలిసి పని చేయడం నాకు ఎంతో ఉత్సాహాన్ని ఇస్తోందని ఆయన పేర్కొన్నారు. నేను ఫెడరేషన్‌తో కలిసి సన్నిహితంగా పని చేస్తాను, రానున్న పోటీలలో భారీయ స్క్వాష్ క్రీడాకారుల బృందం ఉత్తమమైన స్క్వాష్‌ను ప్రదర్శించడం కోసం సంసిద్ధంగా ఉండేందుకు వారికి సాయపడతాను,ఈ ఏడాది రాబోయే కాలం కోసం నేను ఎదురుచూస్తున్నానని, ఆయన పేర్కొన్నారు.

అతడు 1993, 1996 ప్రపంచ ఓపెన్ స్క్వాష్ చాంపియన్ షిప్‌లలో కాంశ్య పతకాన్ని గెలుచుకున్నాడు. అలాగే, 1995, 1997 ప్రపంచ టీం చాంపియన్ షిప్‌లలో ఇంగ్లాండ్ టీంలో భాగంగా రజత పతకాలను సాధించాడు. అతడికి 1998, 2002 సంవత్సరాలలో జరిగిన కామన్ వెల్త్ క్రీడల డబుల్స్ కాంశ్య పతకాలను సాధించాడు. వీటితో పాటుగా, అతడు 1998లో కౌలాలంపూర్ లో జరిగిన కామన్‌వెల్త్ క్రీడలలో సైక్లింగ్‌లో ఇంగ్లాండ్‌కు ప్రాతినిధ్యం వహించాడు.

కాగా, భారతీయ మెన్స్ టీంలో ఉన్న సౌరవ్ ఘోషాల్, రమిత్ టాండన్, మహేష్ మంగావ్‌కర్ ఇటీవలే కౌలాలంపూర్ లో జరిగిన ఏషియన్ టీం చాంపియన్‌షిప్స్‌లలో రన్నర్ అప్‌లుగా నిలిచారు. ఇక, జోషువా చిన్నప్ప, సునైనా కురువిల్లా, ఊర్వశి జోషి ఉవెన్స్ స్క్వాడ్‌లో సెమీఫైనల్స్‌కు చేరుకున్నారు. ఈ ఏడాది జరుగనున్న రెండు ప్రధాన ఈవెంట్లలో మెరుగైన ఫలితాలను సాధించేందకు భారత్ ఎదురుచూస్తోంది.

కామన్‌వెల్త్ క్రీడలు జులై 28 నుంచి ఆగస్టు 8 వరకు బర్మింగ్‌హాంలో జరుగనున్నాయి, ఏషియన్ గేమ్స్ సెప్టెంబర్ 10 నుంచి 25 వరకు చైనాలోని హాంగ్‌ఝౌలో జరుగనున్నాయి.

కాగా, 2018లో జరిగిన కామన్‌వెల్త్ క్రీడలలో డబుల్స్‌లో రెండు రజత పతకాలను భారత్ సాధించింది.

దీపికా పల్లికల్ కార్తీక్, జోషువా చిన్నప్పతో కలిసి వుమెన్ డబుల్స్ గెలుచుకోగా, సౌరవ్ ఘోషాల్ మిక్స్డ్ డబుల్స్‌లో పతకాన్ని సాధించాడు. ఏషియన్ గేమ్స్ 2018లో భారత్ రజత పతకం (మహిళా టీం) ఐదు పతకం సహా మూడు ఈవెంట్లలో నాలుగు కాంశ్య పతకాలను సాధించింది.

భారతీయ క్రీడాకారుల పిఎస్ఎ వరల్డ్ ర్యాంకింగ్‌లుః

పురుషులుః సౌరవ్ ఘోషాల్ (16) రమిత్ టాండన్ (50), మహేష్ మంగావకర్

(51) విక్రమ్ మల్హోత్రా (71) వెలవన్ సాయికుమార్ (122)

మహిళలుః జోషువా చిన్నప్ప (10), తన్వీ ఖన్నా (77) సుసయన కురువిల్లా (108) ఆకాంక్ష సాలుంఖె (157) ఊర్వశి జోషి (169).

కీలక రంగాల జాతీయ పథకాలు నూతన టెక్నాలజీతో పరిపుష్టం

న్యూఢిల్లీ, జనవరి 25:కీలక రంగాల్లో చేపట్టే జాతీయ పథకాలను, కార్యక్రమాలను కొత్త సాంకేతిక పరిజ్ఞానాలు, కొత్తగా ఆవిర్భవిస్తున్న టెక్నాలజీలు ఎంతో పరిపుష్టం చేస్తున్నాయి. ఆయా పథకాలు, కార్యక్రమాల్లో ప్రజా ప్రయోజనాలతో ముడిపడిన సమస్యలకు ఈ టెక్నాలజీలు తగిన పరిష్కారాలు చూపుతున్నాయి. దేశవ్యాప్తంగా ఉన్న 25 సృజనాత్మక కేంద్రాల్లో జాతీయ ఇంటర్ డిసిప్లనరీ సైబర్-ఫిజికల్ సిస్టమ్స్ మిషన్ (ఎన్.ఎం.-ఐ.సి.పి.ఎస్.) ద్వారా ఈ పరిష్కారాలకు రూపకల్పన జరుగుతోంది. బహుముఖ జాతీయ కీలక రంగాలు ప్రభావితం కావడానికి ఈ మిషన్ పరిధిలో రూపుదిద్దుకున్న పలు టెక్నాలజీలు, టెక్నాలజీ వేదికలు ఎంతో దోహదపడుతున్నాయి. కీలకమైన ఇలాంటి రంగాల్లో ఆరోగ్య రంగం ఒకటి. కోవిడ్ వైరస్ మహమ్మారి వ్యాప్తి నేపథ్యంలో కీలకమైన ఈ ఆరోగ్య రంగమే ఎక్కువగా దృష్టిని ఆకర్షించింది.

కృత్రిమ మేధో పరిజ్ఞానం (ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్-ఎ.ఐ.), రొబాటిక్ టెక్నాలజీలకు సంబంధించి బెంగుళూరులోని ఇండియన్ ఇన్.స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ (ఐ.ఐ.ఎస్.సి.)లో ఏర్పాటైన ఆర్ట్.పార్క్స్ సంస్థ కృత్రిమ మేధో పరిజ్ఞానంతో పనిచేసే ఒక సాంకేతిక పరిజ్ఞాన వేదికకు రూపకల్పన చేసింది. వాట్సప్ ద్వారా పంపించిన రొమ్ము ఎక్స్-రే చిత్రాలను కోవిడ్-19 నిర్ధారణ పరీక్షలను వేగంగా జరిపేందుకు ఈ వేదిక వీలు కల్పించింది. ఎక్స్.రే యంత్రాల సదుపాయంలేని డాక్టర్లకు ఇది ఎంతగానో ఉపయోపడింది. ఎక్స్-రే సెటు (చీతీజీఅూవబిబీ) అనే పిలిచే ఈ పరిష్కారం సత్వరం ఫలితాలను అందిస్తుంది. సులభంగా వినియోగించేందుకు అవకాశం ఉంటుంది. మొబైల్ ఫోన్ల ద్వారా పంపించే తక్కువ రెజల్యూషన్ చిత్రాల స్క్రీనింగ్ ప్రక్రియకు కూడా ఇది ఉపయోగపడుతుంది. గ్రామీణ ప్రాంతాల్లో వ్యాధిని పసిగట్టేందుకు ఉపకరిస్తుంది. క్రమసూత్ర యాంత్రిక పద్ధతి అధ్యయన విధానాన్ని వినియోగిస్తూ పనిచేస్తుంది. ఊపిరితిత్తుల్లో అనారోగ్య పరిస్థితిపై ఇది నివేదికను తయారు చేస్తుంది. సంబంధిత వ్యక్తికి కోవిడ్, న్యుమోనియా వంటివి సోకడమో,.. ఇతర అసాధారణ అనారోగ్య పరిస్థితిని నదరు వ్యక్తి ఎదుర్కొనడమో జరిగినపుడు ఈ వ్యవస్థ ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది.

కోవిడ్-19 వైరస్ నిర్ధారణ పరీక్షలకోసం వివిధ పరిష్కారాల అమరికతో కూడిన ఒక కొత్త పద్ధతితో కూడిన టెక్నాలజీని బొంబాయి ఇండియన్ ఇన్.స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐ.ఐ.టి.) సంస్థ శాస్త్రవేత్తల బృందం రూపొందించింది. కోవిడ్.పై రెమెడియల్ యాక్షన్, నాలెడ్జ్ స్కిమ్మింగ్, హోలిస్టిక్ అనాలిసిస్ (రక్షక్) పేరిట ఈ టెక్నాలజీకి రూపకల్పన చేశారు. జోధపూర్ ఐ.ఐ.టి.లోని సాంకేతిక పరిజ్ఞాన సృజనాత్మక కేంద్రం (టి.ఐ.హెచ్.) సహాయ, సహకారాలతో ఈ కృషి జరిగింది. రక్షక్ అనే ఈ వినూత్న పద్ధతితో ఎక్స్-రే ఆధారిత కోవిడ్ నిర్ధారణ పరీక్షల వ్యవస్థను రూపొందించడానికి అవకాశం ఏర్పడింది. (ప్రస్తుతం ఇది భారతీయ వైద్య పరిశోధనా మండలి-ఐ.సి.ఎం.ఆర్. పరీక్షల పరిధిలో ఉంది). అలాగే, భారతీయ, అంతర్జాతీయ కోవిడ్ కేసులకు సంబంధించిన బహిరంగ సమాచార వేదిక (కోవ్.బేస్), క్యాంపస్ రక్షక్ వంటి వ్యవస్థల రూపకల్పనకు కూడా రక్షక్ పద్ధతి దోహదపడింది.

ఇక, రోపార్ ఐ.ఐ.టి.లో అవధ్ పేరిట ఏర్పాటైన సాంకేతిక పరిజ్ఞాన సృజనాత్మక కేంద్రం పరిశోధకులు, స్క్రాచ్.నెస్ట్ అనే స్టార్టప్ కంపెనీ శాస్త్రవేత్తలు యాంబీట్యాగ్ (ంఎఎతిజీణ) అనే కొత్త పరికరాన్ని రూపొందించారు. ఇలాంటి పరికరం రూపొందడం దేశంలో ఇదే తొలిసారి. ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ (ఐ.ఒ.టి.) ఆధారంగా పనిచేసే ఈ పరికరం ఎంతో ఉపయోగకరం. కోవిడ్ మందులు, వ్యాక్సీన్లు, రక్త నమూనాలు, ఆహార పదార్థాలు, పాల పదార్థాలు, మానం ఉత్పాదనలు, జంతువుల వీర్యం వంటివి రవాణా చేస్తున్నపుడు వాటి పరిసరాల ఉష్ణోగ్రతను పర్యవేక్షించగలిగే సామర్థ్యం ఈ పరికరానికి ఉంటుంది. ఇప్పటివరకూ ఇలాంటి పరికరాలను భారతదేశం దిగుమతి చేసుకుంటూ వచ్చింది. కొత్తగా రూపుదిద్దుకున్న యాంబీట్యాగ్ అనే పరికరాన్ని భారీ స్థాయిలో ఉత్పత్తి చేయడానికి సంస్థ సన్నద్ధమవుతోంది. ఈ పరికరాన్ని 400 రూపాయల తయారీ ధరపై అందుబాటులో ఉంచేందుకు చర్యలు తీసుకుంటున్నారు. దేశంలోని వ్యాక్సిన్ల తయారీ కేంద్రాలనుంచి వాటిని ప్రజలకు అందించే కేంద్రాల వరకూ జరిగే కృషిలో ప్రమేయం ఉన్న అన్ని కంపెనీలకూ ఈ పరికరాన్ని తయారీ ధరపైనే అందుబాటులో ఉంచుతారు.

భారతీయ అంతరిక్ష పరిశోధన సాంకేతిక పరిజ్ఞాన వినియోగ సహవ్యవస్థ కేంద్రం (ఐ.స్టార్క్ డి.బి.) పరిధిలో డీప్ టెక్, ఇంజినీరింగ్ రంగంలో ఒక కన్సార్షియంను ఐ.ఐ.టి మద్రాసుకు చెందిన ప్రవర్తక్ టెక్నాలజీస్ ఫౌండేషన్, మరో ఐదు స్టార్టప్ కంపెనీలు కలసి ప్రారంభించాయి. అంతరిక్ష పరిశోధనా సాంకేతిక పరిజ్ఞానాలకు సంబంధించి ఆత్మనిర్భర భారత్ స్థాయిని సాధించే పరుపూర్ణమైన సానుకూల వ్యవస్థ రూపకల్పనే ధ్యేయంగా ఈ సహవ్యవస్థ ఏర్పాటైంది. వేగంగా సత్వర ఉపగ్రహ ప్రయోగం, ఉపగ్రహాల స్థితి, సెన్సార్లు, 6-జి వంటి భావి తరాల కమ్యూనికేషన్ టెక్నాలజీ, ఉపగ్రహాల సమాచారం తదితర అంశాలతో అనుసంధానంపై పూర్తి స్థాయి సానుకూల వ్యవస్థ ఏర్పాటుపై ఈ వ్యవస్థ తన దృష్టిని కేంద్రీకరిస్తుంది.

ఆరోగ్యం, విద్య, ఇంధనం, పర్యావరణం, వ్యవసాయం, వ్యూహాత్మక-భద్రతా రంగం, అధునాతన పారిశ్రామిక రంగం వంటి అంశాల్లో సాంకేతిక పరిష్కారాలను రూపొందిస్తున్న జాతీయ ఇంటర్ డిసిప్లనరీ సైబర్-ఫిజికల్ సిస్టమ్స్ మిషన్ (ఎన్.ఎం.-ఐ.సి.పి.ఎస్.) ప్రస్తుతం దేశంలో అమలులో ఉంది. ఈ కార్యక్రమాన్ని వివిధ ప్రతిష్టాత్మకమైన అగ్రశ్రేణి జాతీయ, పరిశోధనా సంస్థల్లోని సాంకేతిక సృజనాత్మక కేంద్రాల ద్వారా అమలు చేస్తున్నారు. మొత్తం రూ. 3,660కోట్ల వ్యయంతో రూపొందించిన ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రివర్గం 2018 డిసెంబరులో ఆమోదం తెలిపింది. ప్రజా ప్రయోజనాలతో ముడిపడిన సమస్యలకు పరిష్కారాల రూపకల్పనకోసమే సాంకేతికపరిజ్ఞాన సృజనాత్మక కేంద్రాలన్నీ పనిచేస్తున్నాయి.

ఎవరినీ తక్కువ చేసి మాట్లాడొద్దు.. వ్యక్తి గౌరవాన్ని కాపాడుదాం: ఆనంద్ మహీంద్రా

న్యూఢిల్లీ, జనవరి 25:కర్నాటకలోని మహీంద్రా అండ్ మహీంద్రా రాజఒ షోరూమ్ లో ఒక రైతును సేల్స్ మన్ అవమానించడంపై పారిశ్రామికవేత్త ఆనంద్ మహీంద్రా మంగళవారం రెస్పాండ్ అయ్యారు. ఒక వ్యక్తి గౌరవాన్ని నిలబెట్టడం ఎంతో ఇంపార్టెంట్ అని ఆయన తన ట్వీట్టర్ ద్వారా తెలియజేశారు. "ఏఓజీప్తతినిటతీజీఖీతిబవ యొక్క ప్రధాన ఉద్దేశ్యం మా కమ్యూనిటీలు ఉ అన్ని వాటాదారులను అలర్ట్ చేయడమే. ఒక కీలకమైన అంశమేంటంటే.. వ్యక్తి యొక్క గౌరవాన్ని నిలబెట్టడం ఎంతో ముఖ్యం. ఏదైనా ఉల్లంఘన జరిగినప్పుడు మేము దాని చాలా సీరియస్ గానే తీసుకుంటాం" అని ఆయన ట్వీట్ చేశారు.

బొలెరో పికప్ ట్రక్కు కొనేందుకు కర్నాటకలోని ఓ షోరూమ్‌కి వెళ్లిన రైతును సేల్స్ మెన్ తనకు కారు కొనే స్థోమత లేదని వెక్కిరించినందుకు అవమానం జరిగిందని చెప్పాడు. దాంతో ఆ రైతు చాలెంజ్ చేసి అరగంటలో నగదుతో తిరిగి వచ్చాడు. దీంతో సేల్స్ మన్ క్షమాపణలు చెప్పాడు. శుక్రవారం కర్నాటకలోని తుమకూరులోని మహీంద్రా షోరూమ్‌లో జరిగిన ఈ ఘటనకు సంబంధించిన వీడియోలు అంతటా వైరల్ కావడంతో ఆనంద్ మహీంద్రా కూడా ట్విట్టర్‌లో ధ్వజమెత్తారు.

రైతు కెంపేగౌడ బొలెరో కొనేందుకు వెళ్లగా సేల్స్ మన్ అసభ్యంగా మాట్లాడిన విషయం తెలిసిందే. కారు విలువ రూ.10 లక్షలు.. మీ జేబులో రూ.10 కూడా ఉండకపోవచ్చు" అని అసభ్యంగా మాట్లాడాడు. కెంపెగౌడను అతని రూపాన్ని బట్టి తక్కువ అంచనా వేశాడని, రైతు అతని స్నేహితులు ఆరోపిస్తున్నారు. దీంతో ఇద్దరి మధ్య వాగ్వాదం చెలరేగింది. ఈ ఘటనకు సంబంధించి సేల్స్ ఎగ్జిక్యూటివ్ ఎట్టకేలకు కెంపెగౌడకు క్షమాపణలు చెప్పాడు. దాంతో తాను మీ షోరూమ్ నుండి కారు కొనడం ఇష్టం లేదని రైతు తన రూ.10 లక్షలతో వెళ్లిపోయాడు.

మహారాష్ట్ర సర్కారుకు హైకోర్టు మొట్టికాయలు.. కొవిడ్ మృతుల కుటుంబాలకు ఎక్స్ గ్రేషియా ఇవ్వాలి...

న్యూఢిల్లీ, జనవరి 25:కొవిడ్-19 బాధిత కుటుంబాలను ఆఫ్‌లైన్‌లో ఎక్స్ గ్రేషియా క్లెయిమ్ చేయకుండా చేసినందుకు బాంబే హైకోర్టు మహారాష్ట్ర ప్రభుత్వాన్ని నిలదీసింది. పరిహారం కోసం సాంకేతికత ఆధారిత ప్రక్రియను రూపొందించడంలో ఉన్న తర్కాన్ని హైకోర్టు ప్రశ్నించింది. కొవిడ్-19 బాధితుల కుటుంబాలు భౌతికంగా లేదా పోస్ట్ ద్వారా పత్రాలను సమర్పించేందుకు అనుమతించాలని ప్రభుత్వానికి సూచించింది. ప్రమేయ వెల్ఫేర్ ఫౌండేషన్ అనే స్వచ్ఛంద సంస్థ దాఖలు చేసిన పిటిషన్‌ను విచారించిన సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ ఎంఎస్ కార్నిక్‌లతో కూడిన హైకోర్టు ధర్మాసనం ఈ విషయం చెప్పింది. అటువంటి క్లెయిమ్‌లను ప్రాసెస్ చేయడానికి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వెబ్ పోర్టల్ ద్వారా దరఖాస్తు చేసుకోలేకపోయినందున రూ. 50,000 పరిహారం కోరుతూ 56 మంది దరఖాస్తుదారులకు పిటిషనర్ ప్రాతినిధ్యం వహించారు.

రాష్ట్ర విపత్తు ప్రతిస్పందన నిధి (ఆఖీఈ) ద్వారా కొవిడ్ -19 బాధితులపై ఆధారపడిన వారికి పరిహారం పంపిణీ చేయడానికి మహారాష్ట్రకు జాతీయ విపత్తు నిర్వహణ అథారిటీ (ఔఆఓం) మార్గదర్శకాలను రూపొందించిందని పేర్కొన్న సుప్రీం కోర్టు నిర్ణయాన్ని పిటిషనర్లు ధర్మాసనానికి తెలియజేశారు. వాదనలు విన్న తర్వాత, ప్రధాన న్యాయమూర్తి దత్తా ప్రభుత్వ అధికారులతో మాట్లాడుతూ.. సుప్రీం కోర్ట్ ఆర్డర్ అంటే ఎందుకంత నిర్లక్ష్యంగా ఉన్నారు. కొవిడ్ -19 తో మరణించిన వారి కుటుంబాలకు వెంటనే పరిహారం ఇవ్వండి. ఇంత టెక్నికల్‌గా ఎందుకు వెనకబడి ఉన్నారు" అని సీజే దత్తా ప్రశ్నించారు.

మహారాష్ట్ర ప్రభుత్వం క్లెయిమ్‌లు, చెల్లింపుల కోసం ఆన్‌లైన్ పోర్టల్‌ను ప్రారంభించక ముందే అనేక చాల్‌లు, స్లమ్ ఏరియాల్లో క్లెయిమ్ ఫారమ్‌లు పంపిణీ జరిగింది. దీని తర్వాత ఆర్థికంగా బలహీన వర్గాలకు చెందిన 56 మంది కలెక్టర్ కార్యాలయంలో క్లెయిమ్‌లు దాఖలు చేశారని పిటిషన్ పేర్కొంది. సాంకేతిక లోపాల కారణంగా ఆన్‌లైన్ ఫారమ్‌లను అప్‌లోడ్ చేయడం సాధ్యం కాదని, అందువల్ల భౌతికంగా దాఖలు చేసిన క్లెయిమ్‌లను మంజూరు చేయాలని ధర్మాసనం పేర్కొంది. బృహన్ ముంబై మున్సిపల్ కార్పొరేషన్ (ఃఓఅ) వారు స్వీకరించిన 30,000 దరఖాస్తులలో పౌర అధికారం దాదాపు 15,000 దరఖాస్తులను ఆమోదించింది. ఇంతలో ప్రభుత్వ ప్లీడర్ మాట్లాడుతూ ఆన్‌లైన్ పోర్టల్ మొత్తం నేరుగా లబ్ధిదారునికి చెల్లించేలా చూసేందుకు మాత్రమే ఏర్పాటు చేయబడిందని, అందుకే ఎన్‌జిఓ క్లెయిమ్‌ల సమర్పణలో సహాయం చేసే స్థితిలో లేదని అన్నారు. ఈ విషయమై అధికారుల నుంచి ఆదేశాలు తీసుకునేందుకు సమయం కావాలని ప్రభుత్వ ప్లీడర్ కోరారు. తదుపరి విచారణను జనవరి 27కి ధర్మాసనం వాయిదా వేసింది.

ఇచ్ఛాపురంలో ఏనుగుల హల్ చల్

న్యూఢిల్లీ, జనవరి 25:శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం మండలంలో ఏనుగులు హల్ చల్ చేశాయి. ఒడిశా సరిహద్దులోని ముచ్చింద్ర గ్రామంలో ఏనుగులు బీభత్సం సృష్టించాయి. పంట పొలాల్లోకి ప్రవేశించి కల్లాల్లో రైతులు భద్రపరచుకున్న సుమారు 50 బస్తాలు ధాన్యాన్ని

ప్రజాస్వామ్యంలో వ్యవస్థలో ఓటరుదే కీలకపాత్ర జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే

రాజన్న సిరిసిల్ల, జనవరి 25:(నేటినిజం ప్రతినిధి): ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటురు దే కీలక పాత్ర అని దేశ అభివృద్ధి సుపరిపాలన అందించే మంచి నాయకుని ఎన్నుకునే అవకాశాన్ని భారత రాజ్యాంగం దేశ ప్రజలందరికీ కల్పించిందని జిల్లా ఎస్పీ అన్నారు.మంగళవారం జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా జిల్లా పోలీసు కార్యాలయంలో సిబ్బందితో అధికారులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ దేశంలో 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటర్లుగా నమోదు చేసుకోవాలని, ప్రతి ఎన్నికలలో తమ ఓటు హక్కును విధిగా వినియోగించుకోవాలని సూచించారు. ఓటు హక్కును వినియోగించుకోవడం ద్వారా రాజ్యాంగ స్ఫూర్తిని భావితరాలకు తెలియజేయవచ్చని ఎస్పీ పేర్కొన్నారు. ప్రపంచ దేశాలలోనే అతి పెద్ద లిఖిత రాజ్యాంగం కలిగిన భారతదేశంలో ఓటు హక్కు ప్రాధాన్యతను ప్రతి ఒక్కరికి తెలియజేయాల్సిన బాధ్యత పౌరులుగా మనందరి పైనా ఉన్నదన్నారు. ప్రజలను చైతన్యం చేయడం, వారికి ఓటు విలువ గురించి అవగాహన కల్పించడం ద్వారా ప్రజలంతా ఓటర్లుగా నమోదు చేసుకునేలా కృషి చేయాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య , డిఎస్పీ లు, ఏ. ఒ, సి.ఐ లు, ఎస్.ఐ లు జిల్లా పోలీస్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నేర విచారణ మరింత సమర్ధవంతంగా ఉండాలి

-సామాజిక మాధ్యమాల్లో వచ్చే పోస్ట్ పై ప్రత్యేక దృష్టి.

-చట్ట వ్యతిరేక కార్యకలాపాలు,అక్రమ వ్యాపారాలు పై నిఘా ఉంచాలి

-జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే

రాజన్న సిరిసిల్ల, జనవరి 25:(నేటినిజం ప్రతినిధి):నేర విచారణ మరింత సమర్ధవంతంగా చేయడంతో పాటు కేసులను సత్వరం పరిష్కరించే విధంగా పోలీస్ అధికారులంతా సమర్ధవంతంగా పని చేయాలని జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే ఐపీఎస్ సూచించారు. మంగళవారం జిల్లా పోలీస్ అధికారులతో నేర సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూపెండింగ్ కేసులను త్వరితంగా పరిష్కరిస్తూ పెండింగ్ కేసుల సంఖ్య తగ్గించడానికి చర్యలు తీసుకోవాలన్నారు. దీర్ఘకాలంగా పెండింగులో ఉన్న కేసులపై ప్రత్యేక దృష్టి సారించి వెంటనే వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు.పోలీస్ స్టేషన్ కు వచ్చే ప్రతి దరఖాస్తును ప్రాపర్ గా ఎంక్వైరీ చేసి, ఎంక్వైరీ రిపోర్టును ఆన్లైన్లో అప్లోడ్ చేయాలని , క్రిమ్ అగైనెస్ట్ ఉమెన్ కేసుల్లో త్వరగా ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయాలని సూచించారు. రాఅ/రా కేస్ లపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. పోక్సో యాక్ట్ కేసుల్లో విచారణ వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. సాంకేతికతను పూర్తి స్థాయిలో వినియోగించుకుంటూ నేరాలపై నిఘా పెంచాల్సిన అవసరం ఉన్నదని సూచించారు. ప్రతి పోలీస్ స్టేషన్ మరియు ఆఫీస్ లలో 5బ ఇంప్లిమెంటేషన్ చేయాలని సూచించారు. నిందితులను పట్టుకోవడం,నేరాలను నియంత్రణ లో సీసీ కెమెరాలు చాలా ముఖ్య పాత్ర ఉందని సీసీ కెమెరాల పనితీరును ప్రతిరోజూ చెక్ చేసుకోవాలని, పనిచేయని సీసీ కెమెరాల గుర్తించి రిపేర్ చేయించాలని సూచించారు.సామాజిక మాధ్యమాల్లో వచ్చే పోస్ట్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలని సామాజిక మాధ్యమాలు విద్వేషాలతో కూడిన వ్యాఖ్యలు,ఇతరుల మనోభావాలను దెబ్బతీసేలా పోస్టులు పెట్టిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

చట్ట వ్యతిరేకకార్యకలాపాలు,అక్రమ వ్యాపారాలు పై నిఘా ఉంచాలి అని జిల్లాకు రాష్ట్ర సరిహద్దుల నుండి వచ్చే గంజాయి, గుట్కా సరఫరా చేసే మూలాలను, కీలక వ్యక్తులను గుర్తించి వారిపై కేసులు నమోదు చేసి అక్రమ రవాణా పకడ్బందీగా నియంత్రించాలన్నారు.అలాగే జిల్లాలో అక్రమ వడ్డీవ్యాపారుస్తులపై నిగ పెట్టి వారి పై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు.ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రతి రోజూ డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ లు, వాహన తనిఖీలు నిర్వహించాలని డ్రంక్ అండ్ డ్రైవ్ చేస్తూ పట్టుబడిన వ్యక్తుల యొక్క డ్రైవింగ్ లైసెన్స్ తీసుకొని ఆ యొక్క లైసెన్స్ రద్దుకు సంబంధిత రవాణా శాఖ అధికారులకు సిఫారసు చేయాలని అన్నారు. బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించే ప్రాంతాల పై నిఘా ఉంచాలని వారి పై కేస్ లు నమోదు చేయాలని అన్నారు. వాహన తనిఖీలు నిర్వహించిన ప్పుడు ఏ వాహనం పైన మూడు చాలన్స్ పెండింగ్ లో ఉన్నట్లయితే సదరు వాహనాన్ని సీజ్ చేయాలన్నారు.

-కరోన కొత్త వేరియంట్ ఓమి క్రాన్ పట్ల అప్రమత్తంగా ఉండాలి

రోజు రోజుకు విస్తృతంగా వ్యాపిస్తున్న ఓమి క్రాన్ విరియంట్ పట్ల పోలీస్ అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని పోలీస్ స్టేషన్లలో కోవిడ్ నిబంధనలు పాటిస్తూ విధులు నిర్వహించాలని ఆదేశించారు. అలాగే జిల్లా లో ప్రజలందరూ కోవిడ్ నిబంధనలను పాటించేటట్లు చర్యలను తీసుకోవాలని పాటించని వారిపై విపత్తు నిర్వహణ చట్టం ప్రకారం జరిమానాలు, కేసులు నమోదు చేయాలని అధికారులకు సూచించారు.

ఈ సమావేశంలో అదనపు ఎస్పీ చంద్రయ్య ,డిఎస్పీ లు చంద్రశేఖర్ ,చంద్రకాంత్ ,రవికుమార్ సి.ఐలు,ఆర్.ఐ లు, ఎస్.ఐ లు ఐటీ కోర్ సిబ్బంది పాల్గొన్నారు..

చినజీయర్ స్వామిని దర్శించుకున్న ఏపీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్

అమరావతి, జనవరి 25:ఏపీ దేవాదాయశాఖ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్, చిన జీయర్ స్వామిని దర్శించుకున్నారు. మంత్రి వెంట దేవాదాయశాఖ ఉన్నతాధికారులు ఉన్నారు. ఫిబ్రవరి 2వ తేదీ నుంచి శ్రీరామానుజ సహస్రాబ్ది ఉత్సవాలను నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా ఆయన ఉత్సవ విశేషాలను అడిగి తెలుసుకున్నారు. 5వ తేదీన చేపట్టనున్న 216 అడుగుల రామానుజుల విగ్రహావిష్కరణ విశేషాలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమానికి ఏపీ నుంచి ఇద్దరు అధికారులను నియమించామని చిన జీయర్ కు వెల్లంపల్లి వెల్లడించారు.

ఒమిక్రానే చివరి వేరియంట్ అనుకోవడం ప్రమాదకరం

న్యూఢిల్లీ, జనవరి 25:జెనీవా: కరోనా మహమ్మారి ఇప్పుడప్పుడే అంతమవుతుందన్న ఆలోచనలు సరికాదని ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ వో) డైరెక్టర్ జనరల్ టెడ్రోస్ అధనోం ఘెబ్రియేసస్ సూచించారు. మరిన్ని వేరియంట్లు పుట్టుకొచ్చే అతిపెద్ద ప్రమాదం పొంచి ఉందని హెచ్చరించారు. డబ్ల్యూహెచ్ వో ఎగ్జిక్యూటివ్ బోర్డ్ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఒమిక్రాన్ ను గుర్తించిన 9 వారాల్లోనే ప్రపంచవ్యాప్తంగా 8 కోట్ల కేసులు నమోదయ్యాయని ఆయన గుర్తు చేశారు. కొత్త వేరియంట్ కేసుల సంఖ్య.. 2020లో నమోదైన మొత్తం కేసుల కన్నా ఎక్కువని చెప్పారు. గత వారం సగటున ప్రతి మూడు క్షణాలకు 100 ఒమిక్రాన్ కేసులు నమోదయ్యాయని తెలిపారు. ప్రతి 12 సెకన్లకు ఓ ప్రాణం కరోనాకు బలైందన్నారు. కేసులు ఇబ్బడిముబ్బడిగా పెరుగుతున్నా.. మరణాలు మాత్రం అంతగా లేవని పేర్కొన్నారు. అయితే, వ్యాక్సిన్లు ఇంకా అందని ఆఫ్రికా వంటి దేశాల్లో మరణాలు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.

ఒమిక్రానే చివరి వేరియంట్ అని అనుకోవడం చాలా ప్రమాదకరమైన సంకేతమని హెచ్చరించారు. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా ఉన్న పరిస్థితులు.. కొత్త వేరియంట్లు ఉద్భవించేందుకు అనుకూలంగా ఉన్నాయని చెప్పారు. కరోనాను నియంత్రించాలంటే.. దాని తీవ్రతకు ఏర్పడిన పరిస్థితులను మార్చాలని సూచించారు. మహమ్మారి వైరస్ ఎప్పుడు..ఎలా మారుతోందో అంచనా వేయడం కష్టమని టెడ్రోస్ అన్నారు. ప్రస్తుతం కొన్ని దేశాల్లో ఒమిక్రాన్ కేసులు తగ్గుముఖం పట్టాయని, అయితే, చాలా దేశాల్లో ఇంకా వేరియంట్ వ్యాప్తి ప్రబలంగానే ఉందని తెలిపారు. కేసులు ఎక్కువగా వస్తున్న ప్రాంతాల్లోనే కొత్త వేరియంట్లు ఉద్భవించే ముప్పుందని ఆయన హెచ్చరించారు. అయితే, సరైన చర్యలు తీసుకుంటే ఈ ఏడాదే మహమ్మారిని అంత్యదశకు తీసుకురావొచ్చునని ఆశాభావం వ్యక్తం చేశారు. అందుకు అన్ని దేశాలూ డబ్ల్యూహెచ్ వో వ్యూహాలను అమలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. అన్ని దేశాల్లో కరోనా పరీక్షలను పెంచాలని, వ్యాక్సినేషన్ ను మరింత వేగవంతంగా నిర్వహించాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఆక్సిజన్, యాంటీ వైరల్ ఔషధాలను అందరికీ సమానంగా అందించాలన్నారు.

భారీగా గుట్కా, క్రాకర్స్ పట్టివేత

మెదక్, జనవరి 25:ప్రభుత్వం నిషేధించిన గుట్కాలు అంబర్, బ్లూబుల్, ఎడి, చైనీ, రాకెట్, రాజనివస్, స్వాగత్ లు భారీగా పట్టుబడ్డాయి. సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీసులు వాటిని చాకచక్యంగా పట్టుకున్నారు. పట్టుబడిన వాటి విలువ రూ.2,25,000లు ఉంటుందన్నారు. నిందితుడు ఇంటిలో మరొక రూమ్ తనిఖీ చేయగా ఎలాంటి పర్మిషన్ లేకుండా క్రాకర్స్ (పటాకులు) అక్రమంగా దాచి ఉంచిన వాటి విలువ రూ.4 లక్షలు గలవి స్వాధీనం చేసుకున్నట్లు టాస్క్ ఫోర్స్ పోలీసులు తెలిపారు. పట్టుబడిన నిందితుడు సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం వీరమల్లుగా గుర్తించారు.

వచ్చే ఎన్నికల నాటికి రాజకీయాల్లోకి వస్తా- 'సోనూసూద్'

హైదరాబాద్, జనవరి 25:ఏ రాజకీయ పార్టీతో తనకి సంబంధం లేదని స్పష్టం చేశాడు హీరో సోనూసూద్. ఈ తరుణంలో తన పొలిటికల్ ఎంట్రీపై క్లారిటీ ఇచ్చారు. తాను సామాజిక సేవ చేయడం ప్రారంభించినప్పటి నుంచి అన్ని పార్టీలతోనూ కలిసి పనిచేస్తున్నని తెలిపారు. ఢిల్లీ అప్ ప్రభుత్వం తమ ప్రయత్నాలలో తనను అంబాసిడర్గా పేర్కొన్న తర్వాత వివిధ పార్టీల నుంచి చాలా ఆఫర్లు వచ్చాయనీ, రాజ్యసభ సీటు, ఇతర ఉన్నత పదవులు తనకు ఆఫర్ చేశారని ఆయన పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల నాటికి రాజకీయాల్లోకి వస్తానని సోనూసూద్ ప్రకటించారు. తన సామాజిక కార్యక్రమాలను, ఎన్నికలు రెండింటినీ నిర్వహించడానికి తనకు తగినంత పెద్ద టీమ్ లేదన్నారు. కాగా గతంలో పంజాబ్ సీఎం చరణ్ జిత్ సింగ్ చన్నీని కలిసినట్టు చెప్పాడు. ఆయనకి మరోసారి ఛాన్స్ ఇవ్వండని కోరారు. ఆయనకు ప్రజల్లో మంచి గుర్తింపు ఉందనీ, కాంగ్రెస్ ముఖ్యమంత్రి అభ్యర్థిని ప్రకటించాలని అన్నారు. ఆమ్ ఆద్మీ పార్టీ ముఖ్యమంత్రి అభ్యర్థి భగవంత్ మాన్పై, తాను రాజకీయంగా తనను పెద్దగా అనుసరించలేదని, చాలా సంవత్సరాల క్రితం కళాకారుడిగా ఆయనను ఒకసారి కలిశానని చెప్పారు.తన సోదరి మాళవిక సూద్ సచార్ .. మోగా అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేస్తున్నారనీ, ఆమెతో కలిసి ప్రచారం చేస్తానని చెప్పారు. సమాజసేవ అనేది తమ రక్తంలోనే ఉన్నదని, తన తల్లి ఒక ప్రొఫెసర్ అని, పిల్లలకు తన జీవిత పాఠాలన్నీ నేర్పారని అన్నారు. అదేవిధంగా తన తండ్రి ఒక సామాజిక కార్యకర్త అని, మెగాలో చాలా పాఠశాలలు, కళాశాలలు, ధర్మశాలలను తన కుటుంబం నిర్మించారని అన్నారు. ఇప్పుడు తన సోదరి కూడా తన తల్లిదండ్రుల అనుసరిస్తోందని, పంజాబ్లోని మోగా సిటీలో ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారని సోనూసూద్ చెప్పారు. మోగాలో వ్యాక్సినేషన్ ప్రక్రియ చాలావరకు పూర్తికావడానికి తమ సోదరి మాళ్వికనే కారణమన్నారు. మోగాలో నిరక్షరాస్యత, పేదిరికం అనేవి ప్రధాన సమస్యలుగా ఉన్నాయని, ఈ సమస్యల పరిష్కారం కోసం తన సోదరి ఎంతోకాలంగా పోరాడుతున్నారని సూద్ తెలిపారు. ఇప్పుడు తన సోదరి మాళ్వికా సూద్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా మోగా అసెంబ్లీ స్థానం నుంచి బరిలో దిగుతున్నారని, ఆమెను ప్రజలు మంచి మెజారిటీతో గెలిపిస్తారని సోనూసూద్ ధీమా వ్యక్తంచేశారు.

భారత రాజ్యాంగం కల్పించిన శక్తివంతమైన వజ్రాయుధం ఓటుహక్కు - అదనపు కలెక్టర్ భీమ్యానాయక్

రాజన్న సిరిసిల్ల, జనవరి 25:(నేటినిజం ప్రతినిధి): భారత రాజ్యాంగం దేశంలోని 18 సంవత్సరాలు నిండిన వారందరికీ కల్పించిన శక్తివంతమైన వజ్రాయుధం ఓటు హక్కు అని, ప్రతి ఓటరూ నిష్పక్షపాతంగా తన ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ భీమ్యానాయక్ పేర్కొన్నారు. మంగళవారం జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం ఆవరణలో అదనపు కలెక్టర్ అధికారులు, సిబ్బందితో ఓటు హక్కు వినియోగం, ప్రాధాన్యతపై ఓటరు ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతీ ఓటరు ఎన్నికల్లో తన ఓటుహక్కును వినియోగించుకునేటప్పుడు ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా, ఒత్తిడులకు ప్రభావితం కాకుండా, నిష్పక్షపాతంగా ఓటుహక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవడం అంటే బలమైన ప్రజాస్వామ్యానికి పునాది వేయడమే అన్నారు. ఓటు హక్కు ప్రాధాన్యత గురించి ప్రతి ఒక్కరికి తెలియచేయాలన్నదే ఈ కార్యక్రమ ఉద్దేశమన్నారు. ఓటు వజ్రాయుధం లాంటిదని, దానిని అమ్ముకోవద్దని, తమ జీవితాలను బాగుపరిచే నాయకుడిని ఎన్నుకునేందుకు ఓటును సక్రమంగా వినియోగించుకోవాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా ఓటు అర్హత పొంది ఓటర్ గా పేరు నమోదు చేసుకున్న నూతన ఓటర్ లకు ఓటర్ ఐడి కార్డులను ఆయన అందజేశారు. అనంతరం ఓటు హక్కు ప్రాముఖ్యత, వినియోగం, తదితర అంశాలపై జాతీయ ప్రధాన ఎన్నికల కమిషనర్ సుశీల్ చంద్ర అందించిన వీడియో సందేశంను ఆయన వీక్షించారు.

ఈ ప్రతిజ్ఞలో డీఆఓ రాధాకిషన్, డీసీఓ బుద్ధనాయుడు, ఎస్సీ సంక్షేమ అధికారి భాస్కర్ రెడ్డి, సీపీఓ శ్రీనివాస చారి, పౌర సరఫరాల మేనేజర్ హరికృష్ణ, మైనార్టీ శాఖ ఓఎస్డీ సర్వర్ మియా, ఎన్నికల విభాగం ఉప తహశీల్దార్ రెహమాన్, కార్యాలయ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణలో మరో నిరుద్యోగి ఆత్మహత్య

హైదరాబాద్, జనవరి 25:పోరాడి సాధించుకున్న తెలంగాణలో ఉద్యోగం రాలేని మనస్తాపంతో మరో నిరుద్యోగి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన ఖమ్మంలో చోటుచేసుకుంది. రైలు కింద పడి యువకుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మహబూబాబాద్ జిల్లా బయ్యారంకి చెందిన నిరుద్యోగి ముత్యాలసాగర్.. ఉద్యోగ నోటిఫికేషన్ రావడం లేదని మనస్తాపానికి గురై ఆత్మహత్య చేసుకున్నాడు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనాస్థలానికి చేరుకుని పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నారు.

జవహర్‌నగర్‌లో భూ కబ్జాలపై విచారణకు ఆదేశం

హైదరాబాద్, జనవరి 25: నగరంలోని జవహర్‌నగర్‌లో భూ కబ్జాలపై ఏబీఎన్ ఛానల్ ప్రసారం చేసిన వరుస కథనాలకు అధికారులు స్పందించారు. అంతర్గత విచారణకు అధికారులు ఆదేశించారు. ఇప్పటికే బల్లి శ్రీను కబ్జా చేసిన ప్రభుత్వ భూములను విజిలెన్స్ అధికారులు తనిఖీ చేశారు. బల్లి శ్రీను భూ కబ్జా వ్యవహారంపై విజిలెన్స్ అధికారులు ఆరా తీశారు. ఓ వైపు భూ కబ్జాలపై అధికారుల విచారణ కొనసాగుతుండగానే కబ్జా భూములను బల్లి శ్రీను యథావిధిగా అమ్మే ప్రయత్నం చేస్తోన్నాడు. నిబంధనలను ఉల్లంఘించినందుకు ఎందుకు చర్యలు తీసుకోరాదో చెప్పాలని అధికారులు కోరారు.

పాముని ముద్దాడిన వ్యక్తి - ప్రాణాపాయస్థితిలో 'ఆకాష్'

హైదరాబాద్, జనవరి 25:పాముతో గేమ్సూ, ఎంతైనా పాము పామే. పాలు పోసినంతమాత్రన కాటు వేయదా అన్నట్టు.. ఓ వ్యక్తి ఓ పాముని పట్టుకున్నాడు. అంతటితో ఆగాడా దాన్ని ముద్దు పెట్టుకున్నాడు. అది కూడా లిప్ కిస్. సెల్ఫీలు , ఫొటోలు అంటూ హంగామా చేశాడు. మరి పాము ఊరుకుంటుందా.. కస్సుమని కాటు వేయడంతో ప్రాణాపాయస్థితిలో ఉన్నాడావ్యక్తి. ఈ సంఘటన హైదరాబాద్ గాజుల రామారం డివిజన్ కట్ట మైసమ్మ బస్తీలో నివాసం ఉంటున్నాడు. అతడు స్థానికంగా రాళ్లను కొడుతూ కుటుంబాన్ని నెట్టుకొస్తున్నాడు. కాగా పాములను పట్టుకోవడంతో దిట్ట అయిన ఆకాష్ , జనవాసాల్లోకి వచ్చిన విషసర్పాన్ని పట్టుకుని మెడలో వేసుకుని ముద్దుపెడుతూ ఫొటోలకు ఫోజులిచ్చాడు. ఆ తరువాత సర్పాన్ని వదిలిపెట్టాడు. అయితే రాత్రి 9 గంటల ప్రాంతంలో అతను అస్వస్థతకు గురి కావడంతో సూరారంలోని నారాయణ ఆస్పత్రికి తరలించాడు. పాము కాటు వేయడంతోనే అస్వస్థతకు గురైనట్లు, ప్రస్తుతం అతడి పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు.

రోడ్డు రోలర్‌ను ఎత్తుకెళ్లిన ఘరానా చోరులు

రంగారెడ్డి, జనవరి 25: రోడ్డు పక్కనున్న రోడ్డు రోలర్‌ను ఎత్తుకెళ్లి పాత సామాగ్రి వ్యాపారికి విక్రయించారు ఘరానా చోరులు. ఈ సంఘటన తాండూరు మండలం గుండ్లమడుగు తాండాలో వెలుగులోకి వచ్చింది. ఇందుకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. తాండూరు మండలం గుండ్ల మడుగు తాండా సమీపంలో నర్సింహారెడ్డి అనే వ్యక్తి గత 5నెలల క్రితం బ్రిడ్జి, రోడ్డు పనులను చేపట్టారు. ఈ పనులకు బిల్లులు రాకపోవడంతో పనుల కోసం ఉపయోగించిన రోడ్డు రోలర్‌ను అక్కడే వదిలేసి ఇతర ప్రాంతాల్లో చేపట్టే పనుల వద్దకు వెళ్లిపోయారు. తాజాగా రోలర్ అవసరం ఏర్పడడంతో కాంట్రాక్టర్ వద్ద డ్రైవర్ గా పనిచేస్తున్న కోటేశ్వర్ అనే వ్యక్తిని పంపించారు. రోడ్డు రోలర్‌ను తీసుకెళ్లేందుకని డీసీఎంను తీసుకువచ్చారు.

తీరా అక్కడికి వెళ్లాక రోలర్ కనిపించకపోవడంతో అవాక్కయ్యాడు. స్థానికులను, పరిసర ప్రాంతాలను విచారించగా నాలుగైదు రోజుల క్రితం తాండూరు మండలంలోని జినుగుర్తి గ్రామానికి చెందిన షాబోద్దీన్ లారీలో రోలర్‌ను తీసుకెళ్లారని తెలిసింది. కోటేశ్వర్ షాబోద్దీన్ ను కలిసి నిలదీయగా కొందరు వ్యక్తులు కాంట్రాక్టర్ వద్ద రోడ్డు రోలర్ కొనుగోలు చేశామని చెప్పారని, దానిని తాండూరు పట్టణం శేష్ ప్రభ థియేటర్ సమీపంలోని పాత సామాగ్రి వ్యాపారి వద్ద వదిలేందుకు కిరాయి మాట్లాడడంతో తీసుకెళ్లానని వివరించారు. యజమాని కాంట్రాక్టర్ ఆదేశాలతో డ్రైవర్ కరణ్ కోట్ పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు రోడ్డు రోలర్‌ను విక్రయించిన వ్యాపారి వద్దకు వెళ్లి చూడగా అన్ని విప్పేసిన పార్టులతో కనిపించింది. రోడ్డు రోలర్ తమదే అని డ్రైవర్ గుర్తించి పోలీసులకు తెలిపారు. దీనిపై పోలీసులు కేసు నమోదు చేసుకుని లోతుగా విచారణ చేపట్టారు. రోడ్డు రోలర్ ను ఎత్తుకెళ్లిన వారు ఘరానా చోరులు అయి ఉంటారని అనుమానాలు వ్యక్తం చేశారు.

వైఎస్సార్ ఈబీసీ నేస్తం పథకం ప్రారంభించిన సీఎం జగన్

అమరావతి, జనవరి 25: సీఎం జగన్ వైఎస్సార్ ఈబీసీ నేస్తం పథకాన్ని ప్రారంభించారు. ఏపీలోని 3.92 లక్షల మంది లబ్ధిదారులకు రూ.589 కోట్లు విడుదల చేశారు. అగ్రవర్ణ మహిళలకు మెరుగైన జీవనోపాధి, ఆర్థిక సాధికారత కోసం ఈ పథకాన్ని జగన్ తాడేపల్లిలోని తన క్యాంపు క్యారాలయం నుంచి ప్రారంభించారు. వర్చువల్‌గా జరిగిన ఈ కార్యక్రమంలో కంప్యూటర్ బటన్ నొక్కి లబ్ధిదారుల ఖాతాల్లో డబ్బులు జమచేశారు. ఈ పథకం ద్వారా ఏడాదికి రూ.15 వేల చొప్పున మూడేళ్లలో రూ.45 వేలు సాయం చేస్తున్నట్లు జగన్ ఈ సందర్భంగా వివరించారు. 45 ఏళ్ల నుంచి 60 ఏళ్లలోపు వయసున్న అగ్రవర్ణ మహిళలకు ఈ డబ్బులు జమచేస్తున్నట్లు తెలిపారు.

ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు అన్నింటినీ తాము నెరవేర్చుతున్నామని చెప్పారు. ఈబీసీ నేస్తం ద్వారా బ్రాహ్మణ, క్షత్రియ, రెడ్డి, కమ్మ, ఆర్య వైశ్య, వెలమ వర్గాలకు ఆర్థిక సాయం అందిస్తున్నామని వివరించారు. మేనిఫెస్టోలో చెప్పకపోయినప్పటికీ ఈబీసీ నేస్తం పథకం అమలు చేస్తున్నామని జగన్ చెప్పారు. అగ్రవర్ణ పేదలకు మంచి చేయాలన్న ఉద్దేశంతోనే ఈబీసీ నేస్తం పథకాన్ని తీసుకొచ్చామని వివరించారు. రాజ్యాంగ స్ఫూర్తిని అనుసరిస్తూ ఈ రోజు ఈ మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని వ్యాఖ్యానించారు.

మరోసారి సీపీఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా తమ్మినేని ఎన్నిక

హైదరాబాద్, జనవరి 25: సీపీఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా తమ్మినేని వీరభద్రం మరోసారి ఎన్నికయ్యారు. ఈ పదవిని చేపట్టడం ఆయనకు ఇది మూడోసారి. కాగా, 60 మంది కార్యవర్గ సభ్యుల ఎన్నిక కూడా పూర్తి చేశారు. రంగారెడ్డి జిల్లా తుర్కాయంజాల్ లో ఆదివారం నుంచి సీపీఎం తెలంగాణ రాష్ట్ర పార్టీ 3వ మహాసభలు జరుగుతున్నాయి. కాగా రాష్ట్ర కార్యదర్శి రేసులో మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, సీఐటీయూ నేత ఎస్.వీరయ్య, వ్యవసాయ కార్మిక సంఘం నేత వెంకట్ ల పేర్లు కూడా వినిపించాయి. అయితే, తమ్మినేనికే మరోసారి పార్టీ పగ్గాలు లభించాయి.

త్వరలోనే ఆంక్షలను ఎత్తివేస్తాం : అరవింద్ కేజ్రీవాల్ ప్రకటన

న్యూఢిల్లీ, జనవరి 25: ఢిల్లీలో తాజాగా విధించిన కరోనా ఆంక్షలను ఎత్తివేసే విషయంపై ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ప్రకటన చేశారు. త్వరలోనే ఆంక్షలను ఎత్తేస్తామని వెల్లడించారు. శుక్రవారం రాత్రి 10 గంటల నుంచి సోమవారం తెల్లవారుజామున 5 గంటల వరకు విధించిన రాత్రి కర్ఫ్యూ, సరి?బేసి విధానంలో దుకాణాలను తెరవడం వంటి ఆంక్షలను తొలగించాల్సిందిగా గత వారం తనను పలువురు వ్యాపారులు కోరారని గుర్తు చేశారు. ఇవాళ ఢిల్లీలో కరోనా పాజిటివిటీ రేటు 10 శాతం ఉందని, జనవరి 15న అది 30 శాతమని ఆయన వివరించారు. కరోనా కేసులు పెరిగినప్పుడు ఆంక్షలు పెట్టక తప్పలేదని, దాని వల్ల ప్రజలు ఇబ్బందులు పడ్డారని అన్నారు. అవసరం కాబట్టే ఆంక్షలను పెట్టాల్సి వస్తోందన్నారు.

ఆంక్షలు ఎత్తేయడానికి లెఫ్టినెంట్ గవర్నర్ కు తాను ప్రతిపాదనలు పంపినా ఆయన అంగీకరించలేదన్నారు. త్వరలోనే ఆంక్షలు ఎత్తేసేలా ఎల్జీని ఒప్పిస్తామన్నారు. ఢిల్లీలో ఫస్ట్ డోస్ వ్యాక్సినేషన్ 100 శాతం పూర్తయిందని, 82 శాతం మంది రెండు డోసుల టీకాను తీసుకున్నారని కేజ్రీవాల్ చెప్పారు. వాస్తవానికి ఆంక్షలను ఎత్తేయాలని శుక్రవారమే ఎల్జీకి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించింది. అయితే, కరోనా కేసులు పెరిగిపోతుండడంతో ఇప్పుడే వద్దని ఆయన సూచిస్తూ, ప్రభుత్వ ప్రతిపాదనను తిరస్కరించారు. కేసులు తగ్గాక ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని సూచించారు.

కరోనా వ్యాప్తి.. ఏపీ ప్రభుత్వం కీలక ఉత్తర్వులు జారీ

అమరావతి, జనవరి 25: కరోనా కేసులు పెరుగుతున్న నేపథ్యంలో ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయాలను తీసుకుంది. ఇకపై ఉదయం పూట ప్రార్థనలను నిలిపివేయాలని ఆదేశాలు జారీ చేసింది. పాఠశాలల్లో క్రీడలు నిర్వహించవద్దని తెలిపింది. విద్యార్థులు ఒకే చోట గుమికూడకుండా అధ్యాపకులు చర్యలు తీసుకోవాలని సూచించింది. పాఠశాల గదులను, ఆవరణను ఎప్పటికప్పుడు శానిటైజ్ చేయాలని ఆదేశించింది.

అఫిలియేట్ చేయబడిన పాఠశాలలన్నింటికీ ఋణాలను అందించేందుకు నిసాకు అధికారిక ఫైనాన్సింగ్ భాగస్వామిగా మారిన ప్రోటియం

హైదరాబాద్, జనవరి 25: ప్రముఖ ఇంజినీరింగ్ ఆధారిత, రిస్క్ ఫోకస్డ్ లెండింగ్ ప్లాట్‌ఫామ్ ప్రోటియం, ఇప్పుడు నేషనల్ ఇండిపెండెంట్ స్కూల్స్ అలయన్స్ (నిసా)తో అధికారికంగా ఫైనానింగ్ భాగస్వామిగా ఒప్పందం చేసుకుంది. నిసాకు అనుబంధంగా ఉన్న 55,400 పాఠశాలలకు ఆర్థిక పరిష్కారాలను ప్రోటియం అందించనుంది.

గతంలో ప్రొటియం, తెలంగాణా గుర్తింపు పొందిన పాఠశాలల మేనేజ్‌మెంట్స్ అసోస